నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 1 జూన్ 2025 12 పేజీలు

### జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలో

# వెహికల్ అలవెన్స్ ప్రక్క తోవ .....?

- వాహనాలు వినియోగించకుండానే బిల్లులు డ్రా చేశారని ఆరోపణలు
- సుమారు నాలుగు సంవత్సరాలుగా నిధులు దుర్వినియోగం
- ఇది "మామూలే" అంటున్న అధికారులు




**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలో వెహికల్ అలవెన్స్ ప్రక్క తోవ పట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో వాహనానికి ప్రతి నెల రూ 33000 వెహికల్ అలవెన్స్ ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లిస్తుండగా వాహనాలు వినియోగించకుండానే వాడినట్టు బిల్లులు డ్రా చేసి వెహికల్ అలవెన్స్‌ను దుర్వినియోగం చేస్తున్నట్టు సమాచారం. జిల్లా సమీకృత కార్యాలయ భవన సముదాయంలో గల కార్యాలయంలోనే ఇంత ధర్జాగా నిధులు దారిమళ్లిస్తుంటే సంబంధిత శాఖ అధికారులు "మామూలు" గా తీసుకోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.

(వివరాలు 2లో)

### కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై...

# "చార్ పత్తా" సినిమా మొదలైంది

- నిర్మాత, దర్శకత్వం కాంగ్రెస్ పార్టీదే
- 6 గ్యారంటీలపై చర్చను దారి మళ్లించేందుకు కొత్త ఎత్తుగడ
- బీఆర్ఎస్ అవినీతి, కుటుంబ పార్టీ..
- ఆ పార్టీతో బీజెపి పొత్తు ప్రసక్తే లేదు
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ముమ్మాటికీ దేశద్రోహమే
- భారతసైన్యం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి
- ఈసారి బీజేపీకి అవకాశమిచ్చేందుకు ప్రజలు సిద్ధమయ్యారు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా బీజేపీని అడ్డుకోలేవు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**సూర్య, కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై కాంగ్రెస్ పార్టీ దర్శకత్వంలో కల్వకుంట్ల కవిత ప్రధాన పాత్రధారిగా 'చార్ పత్తా' సినిమాను నడిపిస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ప్రజలకు ఎలాంటి మేలు కలిగించని ఇట్లా డ్రామాలతో సాధించేదేమీలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, దీనిపై ప్రజలు తీవ్రమైన ఆగ్రహంతో ఉండటంతో వాళ్ల దృష్టిని మళ్లించేందుకు ఇట్లాంటి ఎత్తుగడ వేస్తోందని విమర్శించారు. కరీంనగర్ లోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నిర్మాణ, దర్శకత్వంలో "చార్ పత్తా" సినిమా నడుస్తోంది. ఇందులో కేసీఆర్ ను జోకర్‌గా మార్చారు. నేనడుగుతున్నా. కవిత ఎపిసోడ్ తో ప్రజలకు ఏమైనా మేలు జరుగుతోందా? మీడియా కూడా ఆలోచించాలి. 6 గ్యారంటీలపై చర్చ జరగకుండా చిట్ చాట్‌ల (మిగతా 2లో)

# ఏసీబీ వలలో అవినీతి చేప..

- భూ పంచానామా ధృవీకరణకు లంచం డిమాండ్ చేసిన సర్వేయర్
- విసిగి ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు



**సూర్య, ఎల్లారెడ్డిపేట**

భూమి సర్వే పంచానామా ధృవీకరణ పత్రానికి లంచం తీసుకుంటుండగా ఎల్లారెడ్డి పేటకు చెందిన సర్వేయర్ నాగరాజును ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి రెడ్ హ్యాండెడ్‌గా శనివారం పట్టుకున్నారు. డీస్పీ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి పేట తహసీల్దార్ ఆఫీస్‌లో సర్వేయర్‌గా విధులు నిర్వర్తిస్తున్న నాగరాజు వెంకటాపూర్‌కు చెందిన జక్కాపురం మల్లేశం అనే రైతు కు చెందిన వెంకటాపూర్‌లో భూమి సర్వే నెంబర్ 476లోని 6 గుంటల భూమి కొలతల పంచనామ ధృవీకరణ పత్రం కోసం రూ.లక్ష రూపాయలు డిమాండ్ చేశాడు. ఇందు కోసం మల్లేశం గతంలో రూ.22 వేలు సర్వేయర్‌కు ఇచ్చాడు. మిగతా డబ్బుల కోసం ఇబ్బందులు రైతును సర్వేయర్ ఇబ్బంది పెడుతుండగా విసిగి పోయిన మల్లేశం ఏసీబీని ఆశ్ర యించాడు. మరో 15 వేలు ఇస్తానని నాగరాజుకు చెప్పి ఏసీబీకి సమాచారం ఇచ్చి చంద్రంపేట రైతు వేదిక వద్దకు రప్పించాడు.మరో రూ.15 వేలు లంచం మల్లేశం సర్వేయర్‌కు ఇస్తుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు. అనంతరం నాగరాజును అధికారులు ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయానికి తరలించి విచారణ జరిపారు.

# పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

బక్రీద్ పండుగను పురస్కరించుకొని పశువుల అక్రమ రవాణా నిరోధానికి జిల్లాలో అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారని, అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం తెలిపారు. జూన్ 7న బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, ఎద్దులు, కోడె దూడలను అక్రమంగాతరలించకుండా జిల్లాలో 3 చెక్ పోస్ట్ లను బసంత్ నగర్, దుబ్బపల్లి, గుంపుల వద్ద ఏర్పాటు చేస్తున్నా మని అన్నారు.పోలీసు,పశసంవర్ధక శాఖ అధికారులు సంయుక్తంగా చెక్ పోస్టలలో విధులు నిర్వ హిస్తున్నారని ,ఈ చెక్ పోస్టుల 24 (మిగతా 2లో)



# భేటీ బచావో బేటీ పడావోపై విస్తృత ప్రచారం కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

2లో



# కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై...

## - "చార్ పత్తా" సినిమా మొదలైంది



**(మొదటి పేజి తరువాయి)**

పేరుతో ప్రజల దృష్టి మళ్లించే కుట్ర జరుగు తోంది. మీకు తెలుసు కదా...గతంలో బీఆర్ఎస్ పాలనలో చాలా మంది ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్ లోకి వచ్చినప్పుడల్లా కేసీఆర్ ఆ పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమై బీజేపీతో పొత్తు పెట్టుకుంటామని, నాకు కేంద్ర మంత్రి పదవి ఇస్తారని మాయ మాటలు చెప్పి వాళ్లను బీజేపీ లోకి వెళ్లకుండా చేశారు. అసలు బీఆర్ఎస్ అంటేనే కుటుంబ, అవినీతి పార్టీ, అవినీతి పార్టీ. కవితను అరెస్ట్ చేయకుండా ఉండటానికి బీజేపీతో కలవడానికి బీఆర్ఎస్ ప్రయత్నించింది. కానీ అట్లాంటి అవినీతి, కుటుంబ పార్టీని మేం దగ్గరకు కూడా రానీయ్యలేదు. అసలు కుటుంబ పార్టీలకు బీజేపీ దూరం. ఇవన్నీ తెలిసే ప్రజల దృష్టిని మళ్లించేందుకు కల్వకుంట్ల ఆర్ట్స్ ప్రొడక్ష న్ లో కాంగ్రెస్ నిర్మాతగా, డైరెక్టర్ గా 'చార్ పత్తా' సినిమాను నడిపిస్తున్నరు. వాళ్లు ఎన్ని డ్రామాలాడినా బీఆర్ఎస్‌ను దగ్గర తీసే ప్రసక్తే లేదు. ఆ పార్టీతో పొత్తు ఊసే ఉండదు. ప్రజలు అన్నీ గమనించారు. కాంగ్రెస్ దొంగ హామీలను, బీఆర్ఎస్ మోసాలను కళ్లారా చూశారు. బాధలు పడ్డారు. అందుకే ఈసారి కాంగ్రెస్‌కు గుణ పాఠం చెప్పేందుకు సిద్ధమ య్యారు. దీంతోపాటు "అందరికీ ఇచ్చాం అవకాశం....ఈసారి బీజేపీకి ఇద్దాం అవకా శం"అని ప్రజలు నిర్ణయానికి వచ్చారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని చూస్తున్నాయి. వాళ్లెన్ని కుట్రలు చేసినా బీజేపీని అధికారంలోకి రాకుండా ఈసారి అడ్డుకోలేరు అని అన్నారు.పంటలకు మద్దతు ధర పెంచుతూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ రైతాంగం పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాం. బీజేపీ అధికారంలోకి వస్తే రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 2014లో బీజేపీ ఇచ్చిన హామీని మోదీ నెరవేరుస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను (ఎంఎస్‌పీ) పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెంచిన ధరల ప్రకారం, వడ్లకు కనీస మద్దతు ధర క్వింటాల్‌కు 69 రూపాయలు పెంచారు. పెంచిన ధరతో కలిపి సాధారణ వడ్లకు MSP 2,369 రూపాయలు, 'ఏ' గ్రేడ్ రకం వరి ధాన్యం ధర క్వింటాల్‌కు 2,389 రూపాయ లైంది. యూపీఏ హయాంలో వడ్లకు కనీస మద్దతు ధర రూ.1310 ఉంటే...మోదీ హయాం లో రూ.2389 లకు పెరిగింది. అంటే గతంలో ఇచ్చిన హామీ మేరకు MSP 81 శాతం పెంచా రు. వీటితోపాటు పత్తి 589 రూపాయలు, నువ్వులు రూ. 579 రూపాయలు, మొక్కజొన్న 2,400 రూపాయలదాకా కనీస మద్దతు ధర పెంచినం.. నూనెగింజల విషయానికొస్తే పల్లీలకు 480 కు, సన్ ఫ్లవర్ కు 441, సోయాబీన్ కు 436 ల చొప్పున కనీస మద్దతు ధర పెంచినం. పప్పుధాన్యాల విషయానికొస్తే కందులకు 450, పెసరపప్పుకు 86లు, మినుములకు 400 రూపా యలు అదనంగా ఎమ్మెస్పీ పెంచినం. మోదీ ప్రభుత్వం వచ్చాక వడ్లకు 81 శాతం, జొన్నల కు 147 శాతం, సజ్జలకు 122 శాతం రాగుల కు 226 శాతం, మొక్కజొన్నకు 83 శాతం, పెసర్లకు 95 శాతం, పల్లీలకు 82 శాతం కనీస మద్దతు ధర పెరిగింది. వీటితోపాటు యూరి యా ధర మార్కెట్లో విపరీతంగా పెరిగినప్పటికీ ఆ భారమంతా కేంద్రమే భరిస్తూ రైతులకు సబ్సిడీపై అందిస్తూ రైతులకు ఒక్కో ఎకరానికి 18 నుండి 20 వేల రూపాయలదాకా పెట్టుబడి భారాన్ని తగ్గించింది. ఇగ పండించిన వడ్లను పూర్తిగా కేంద్రమే కొనుగోలు చేస్తోంది. గత పదేళ్లలో వడ్ల కొనుగోలు కోసమే దాదాపు 2 లక్షల 29 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిం ది.రాబోయే రోజుల్లో రైతులను ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ఈ విషయంలో కేంద్రం చేయాల్సిందంతా చేస్తున్నా, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసింది. యాసంగి వడ్లకు సంబంధించి రైతులు ఎన్ని బాధలు పడ్డరో కళ్లారా చూసినం. వానలతో పండించిన పంట కొనుగోలు కేంద్రా ల్లో తడిసిపోతుంటే కనీసం టార్పాలిన్లు కూడా ఇయ్యకుండా రైతులను వేధించిర్రు. తాలు, తడిసిన వడ్లని సాకు చూపుతూ క్వింటాలుకు పది కిలోలదాకా కటింగ్ చేసి రైతులను దోచుకు న్నరు. ఇగ బోనస్ పైసలిస్తమన్నరు. ఇంతవరకు నయాపైసా ఇయ్యలే. అసలు వడ్ల కొనుగోలు పైసలే ఇంతవరకు రాలేదని రైతులంతా మొత్తు కుంటున్నరు. రైతుల విషయంలో కేసీఆర్ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది అని అన్నారు.అన్నీ గాలికి వదిలేసి 18 నెలలుగా టైంపాస్ పొలిటిక్స్ చేస్తున్నారు. 6 గ్యారంటీలపై చర్చ జరుగుతుంటే ఏదో ఒక అంశాన్ని తెరపైకి తీసుకొస్తున్నరు. బీఆర్ఎస్ సర్కార్ అవినీతి విషయంలో కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపిస్తామన్నారు. కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, ఫాంహౌజ్, ఫార్ములా ఈ రేసు కేసుల విషయంలో కేసీఆర్, కేటీఆర్ లను అరెస్ట్ చేస్తామని చెప్పి మాట తప్పారు. కాంగ్రెస్ పై ప్రజలకు నమ్మకం పూర్తిగా పోయింది. ఢిల్లీకి పోయి మూటలు అప్పగించడం తప్ప కాంగ్రెసో ళ్లతో ఏదీ చేతగాదని తేలిపోయింది అని అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు. భారత సైన్యం ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసేలా ఉన్నాయి. పాకిస్తాన్ ఉగ్రవాదులను పెంచిపోషించేలా ఉన్నాయి. రాఫెల్ యుద్ద విమానాలను వినియోగించింది భారత సైన్యం. వాటిని విమర్శించడమంటే భారత సైన్యంపై కాంగ్రెస్ కు నమ్మకం లేనట్లుగా భావించాల్సి ఉంటుంది. ఆర్మీ చీఫ్ పై విశ్వాసం లేదా? మాట్లాడితే ఇందిరాగాంధీ గురించి మాట్లాడ తారు. ఇందిరా హయాంలో యుద్ధం జరిగితే పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను ఎందుకు స్వాధీనం చేసుకోలేకపోయింది? పాకిస్తాన్ ఉగ్రవాదులను ఎందుకు విడిచిపెట్టారు? కాశ్మీర్ లో రెండు జాతీయ జెండాలు, రెండు రాజ్యాంగాలకు అనుమతి ఇచ్చిందెవరు కాంగ్రెస్సే కదా? పుల్వామా దాడిలో భారత సైనికులను చంపితే పాకిస్తాన్ భూభాగంలోకి చొరబడి ఉగ్రవాదులను మట్టుబెట్టిన చరిత్ర భారత సైన్యానికి ఉంది. అమెరికాలో సెప్టెంబర్ 11 దాడుల్లో ట్విన్ టవర్స్ పై ఉగ్రవాదులు దాడి చేస్తే 10 ఏళ్లదాకా ఒసామా బిన్ లాడెన్ ను పట్టుకోలేకపోయింది. కానీ పెహల్ గాం ఘటన జరిగిన 15 నిమిషా ల్లోనే పాకిస్తాన్ భూభాగంలోకి చొచ్చుకపోయి ఉగ్రవాదులను, ఉగ్రవాద శిబిరాలను మట్టు పెట్టిన గొప్ప చరిత్ర భారత సైన్యానికుంది అని అన్నారు.

---

### జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలో

# వెహికల్ అలవెన్స్ ప్రక్క తోవ.....?

**- వాహనాలు వినియోగించకుండానే బిల్లులు డ్రా చేశారని ఆరోపణలు**

**- సుమారు నాలుగు సంవత్సరాలుగా నిధులు దుర్వినియోగం - ఇది "మామూలే" అంటున్న అధికారులు**

**(మొదటి పేజి తరువాయి)**

**వెహికల్ అలవెన్స్ అంటే....**

వివిధ శాఖల్లో ఓ స్థాయిలో పని చేసే అధికారు లకు విధుల్లో బాగంగా గ్రామాల్లో పర్యటించడం కోసం ప్రభుత్వం వెహికల్ అలవెన్స్ చెల్లిస్తుంది. అధికారులు అద్దె వాహనాల యజమానులతో ఒప్పందం కుదుర్చుకుని డ్రైవర్ జీతంతో సహా ప్రతి నెల రూ 33000 వేలు చెల్లిస్తారు. ప్రతినెల 2500 కిలో మీటర్ల వరకు వాహనాలను విని యోగించవచ్చు. ఇందుకు గాను పెట్రోల్ చార్జీలు అవసరం మేరకు అదనంగా చెల్లిస్తారు. అయితే కొందరు అధికారులు టాక్స్ పర్మిట్ వాహనాల ను కాకుండా తమ బంధువుల స్వంత పర్మిట్ వాహనాలను వినియోగించి బిల్లులు డ్రా చేస్తారని ఆరోపణలున్నాయి.

**- లేని వాహనాలకు బిల్లులు...**

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలో పిడి, ఏపిడి, ఐదుగురు డిపిఎంలకు ప్రభుత్వం వాహన సౌకర్యం కల్పించింది. వీరు గ్రామాల్లో సెర్ప్ కార్యక్రమాలు, ఇతర సంక్షేమ పథకాల అమలు ను నిత్యం పర్యవేక్షించాలి. ఆ వివరాలు టూర్ డైరీలో నమోదు చేయవలసి ఉంటుంది. అయితే పిడి, మరో ఇద్దరు డిపిఎంలు మినహాయిస్తే మిగతా వారు వాహనాలు వాడటం లేదని ఆరో పణలు ఉన్నాయి. ఈ క్రమంలో వాహనాలు వాడకుండా ఫీల్డ్ విజిట్ ఎలా చేస్తున్నారన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

**- బిల్లుల చెల్లింపులో జాప్యంతో వాహనాల విని యోగం భారమవుతుంది**

**- చరణ్ దాస్, ఏపిడి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ**

వెహికల్ అలవెన్స్ బిల్లులు పెడుతున్న మాట వాస్తవమే కాని బిల్లుల చెల్లింపులో జాప్యం వల్ల వాహనాల వినియోగం భారమవుతుంది. అందు వల్ల ఒక్కోసారి ఒక వాహనంలో ఇద్దరు, ముగ్గు రు అధికారులు గ్రామాల్లో ఒకే రోజు పర్యటిస్తు న్నారు. వాహనాలు లేకుండా వెహికల్ అలవెన్స్ తీసుకుంటున్న విషయం నా దృష్టికి రాలేదు. దీనిపై విచారించి బాధ్యులపై చర్యలు తీసు కుంటాం.

---

## భేటీ బచావో బేటి పడావోపై విస్తృత ప్రచారం కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




భేటీ బచావో బేటి పడావోపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రోజున జిల్లా స్థాయి బహుళ సభ్యుల అధికారిక సమావేశం జిల్లా కలెక్టర్, చైర్ పర్సన్ డి ఎల్ ఎం ఎం ఏ ఏ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ గర్భవతిగా నమోదు అయినప్పటి నుండే ఆశా కార్యకర్తలు ఇంటికి వెళ్లి కౌన్సిలింగ్ చేయవలెనని తెలిపారు. స్కానింగ్ సెంటర్లలో గర్భవతులకు స్కానింగ్ చేసినప్పుడు విధిగా ఫారం ఎఫ్ లను నింపవలెనని దానిని ఆన్లైన్లో నమోదు చేయవలెను అదేవిధంగా అబార్షన్ జరిగినటువంటి వారిపైన ప్రత్యేక శ్రద్ధ చూపించవలెనని, ఏ కారణం చేత అబార్షన్ అయిం దో గ్రహించవలనని ఆదేశించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో దరఖాస్తు చేసుకున్న మూడు నూతన స్కానిం గ్ రిజిస్ట్రేషన్ సెంటర్స్ 10 రెన్యువల్ సెంటర్స్‌కు అనుమతి ఇచ్చే విషయం గురించి కలెక్టర్కు నివేదించడం జరిగిందనీ తెలిపారు. కమిషనర్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశానుసారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నిబం ధనలు అతిక్రమించిన మూడు స్కానింగ్ సెంటర్లకు జరిమానా విధించడం హెచ్చరిక నోటీసులు జారీ చేయడం గురించి వివరించారు. మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ కోసం అమలవుతున్న నియమ నిబంధనలను కమిటీతో చర్చిం చారు. ప్రతినెల ఫామ్ ఎఫ్ ఆన్లైన్ పోర్టల్ లో పొందు పరుచడం. 5వ తారీఖు లోపల వారికి కేటాయించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కార్యాలయంలో సమర్పించవలెనని సూచిం చారు.ప్రస్తుతం జిల్లాలో 78 స్కానింగ్ సెంటర్స్ అనుమతి పొంది ఉన్నా యి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ హేమంత్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీని వాస్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ సుధీర్,హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమే శ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం, ఆరోగ్య పర్యవేక్ష కులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

**- పశువుల అక్రమ రవాణా నివారణ చేస్తే కఠిన చర్యలు**

గంటల పాటు పనిచేస్తా యని అవసరమైతే మరో చెక్ పోస్ట్ కూడా ఏర్పా టు చేస్తామని కలెక్టర్ తెలిపారు.పశువుల తరలించే వాహనం వాహన డ్రైవర్ వివరాలు ఉన్న వారి అమ్మిన వారి వివరాలు ఎక్కడి నుంచి ఎక్కడి వరకు తీసుకెళ్తున్నారనివివరాలను అధికారులు పరిశీలిస్తారని తెలిపారు. పశువుల మార్కెట్ (సంత)లో కూడా పశువులను కొనడం కానీ, అమ్మడం కానీ చేయడం వెంటనే నిలిపివేయాలని, బక్రీద్ పండుగకు అక్రమంగా ఆవులు ఎద్దులు లేక దూడలను రవాణా అడ్డుకోవడం లక్ష్యంగా పనిచేస్తు న్నామని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఎరువుల దుకాణం తనిఖీ చేసిన ఏవో త్రివేదిక

**సూర్య రామడుగు**



రామడుగు మండలం వెధిర గ్రామంలో శనివారం మండల వ్యవసాయ శాఖ అధికారిని త్రివేదిక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఎరువుల దుకాణంలో రైతులకు పత్తి వరి ధాన్యం విత్తన బ్యాగులను విక్రయిస్తున్న ఎరువులు తదితర సంబంధిత రిజిస్టర్లో నమోదు చేస్తున్నారా లేదా అన్న విషయాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎప్పటికప్పుడు రిజిస్టర్లో విక్రయించిన స్టాకు వివరాలు నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.

### ఇసుక అక్రమ రవాణాకు

## పాల్పడిన వ్యక్తుల బైండోవర్

**సూర్య కరీంనగర్**

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడి, కేసు నమోదు అయిన ఐదుగురు వ్యక్తు లను మరొకసారి ఎలాంటి చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టకుండా ముందసు గా కరీంనగర్ రూరల్ తహసిల్దార్ ముందు హాజరు పరిచి, మరొకసారి ఎలాంటి చట్ట వ్యతిరేక చర్య చేపట్టిన లక్ష రూపాయల జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష విధించేట్లుగా పూచికత్తుపై బైండోవర్ చేసి పంపడం జరిగిందని కరీంనగర్ రూరల్ సీఐ ఎ.నిరంజన్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది

**సూర్య, వేములవాడ:**



తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని వేలాది మంది కార్మికుల మధ్యలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఖతార్ మినిస్టర్ ఆఫ్ లేబర్ ఖలీద్ మొహమ్మద్ హాజరయ్యారు. ప్రభుత్వ విప్ మాట్లాడారు. కండంతరాలు దాటిన తెలంగాణ బిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా కుల మత బేధాలు లేకుండా అందర్నీ ఏకం చేసి ఒక వేదికపైకి తీసుకొస్తూ తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలను పెంపొందిస్తూ అనేక సామాజిక సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్న తెలంగాణ గల్ఫ్ సమితి కార్మిక సంఘాన్ని చూస్తుంటే గర్వంగా ఉందని ఆయన కొనియాడారు. కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తూచా తప్పకుండా అన్ని విధాల ఆదుకుంటామని ఆయన అన్నారు..తెలంగాణ ప్రభుత్వం గల్ఫ్ కార్మికులకు అండగా ఉంటుందనీ తెలిపారు. ఖతార్ లేబర్ మినిస్టరీ రిప్రజెంటివ్ శ్రీ కాళీ మహమ్మద్ గల్ఫ్ సమితి చేస్తున్న సేవలను కొనియాడారు..ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎన్ఆర్ఐ గల్ఫ్ అధ్యక్షులు గల్ఫ్ అడ్వైజర్ కమిటీ మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గల్ఫ్ బోర్డు అడ్వైజరి కమిటీ మెంబర్ గుగ్గిళ్ళ రవి గౌడ్,ఎస్సీబీఎఫ్ అధ్యక్షుడు శ్రీ శానవాజ్, ఎస్సీబీఎఫ్ అడ్వైజర్ చైర్మన్ కోదూరి శివప్రసాద్,ఐసిసి అడ్వైజర్ చైర్మన్ బాబు రాజన్న,తెలంగాణ గల్ఫ్ సమితి గౌరవ అధ్యక్షులు సుందరగిరి శంకర్ గౌడ్, ఎస్సిబీఎఫ్ ఉపాధ్యక్షుడు రషీద్ మహమ్మద్, ఎస్సీబీఎఫ్ జనరల్ సెక్రెటరీ దీపక్ శెట్టి, సెక్రెటరీ జాఫర్ మినీషిప్ అమర్ సింగ్, ఐసీసీ నుంచి సంస్కృత కార్యదర్శి నందిని అబ్బ గౌని, ఐసీసీ మెంబర్ వెంకప్ప, ఐ స్ సి కార్యవర్గ సభ్యులు దీపక్ చుక్కల, సోమరాజు,తెలుగు సంఘాలు అధ్యక్షులు, హరీష్ రెడ్డి, సుధ, శ్రీరామోజుల నరసింహ మూర్తి, అబ్బాగౌని శ్రీధర్ తెలంగాణ గల్ఫ్ సమితి కార్యవర్గ సభ్యులు సంధ్యారాణి, ఎల్లయ్య బండపెల్లి, వెంకటేష్, మనోహర్, ప్రీతిష్, రజిత రెడ్డి, రాకేష్, ప్రసాద్ నిమ్మల, రాజేశ్వర్, అడ్వైజర్ చైర్మన్ కృష్ణకుమార్, ఎల్లయ్య తల్లపెల్లి చింతకుంటా మహేందర్,గడ్డి రాజు, కృష్ణా శ్రీరామోజు, ప్రియ ముకల, గోలి శ్రీనివాస్ తదిరులు ఉన్నారు.

# గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఈనెల జూన్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.జూన్ మూడో తేదీ నుంచి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులపై జిల్లాలోని ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్లు,డీటీలు,ఆర్ఐలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణ, అప్లికేషన్లు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో వచ్చే నెలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో నిర్వహించే సదస్సులపై రెండు రోజుల ముందుగా ఆయా గ్రామాలకు సమాచారం ఇవ్వాలని, అప్లికేషన్‌తో పాటు ఇవ్వాల్సిన పత్రాలపై సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సదస్సులు నిర్వహించాలని, సదస్సులు నిర్వహించే చోట హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని అన్నారు. అప్లికేషన్ పూర్తిగా పక్కా సమాచారంతో నింపాలని,ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ భూములను పరిరక్షించాలని స్పష్టం చేశారు. అప్లికేషన్ స్వీకరించిన తర్వాత దరఖాస్తుదారులకు రిసీవ్డ్ కాఫీ అందజేయాలని, వారి కోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాలని సూచించారు. ప్రతి మండలంలో రెండు టీములు ఏర్పాటు చేసి ఒక టీముకు తహసిల్దార్, మరో టీంకు డిప్యూటీ తాసిల్దార్ నేతృత్వం వహించాలని సూచించారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులకు వచ్చేముందు భూమికి సంబంధించిన పత్రాలను తీసుకెళ్లాలని ఇట్టి సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు,రాధాభాయ్ పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఐఐటి నీట్ కోర్సులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశానుసారం బాలికల చదువు పైన ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను ఎదగనిద్దాం అనే సూక్తితో శనివారం రోజున శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఐఐటి ఫౌండేషన్ కోర్సులను ఐఐటి జేఈఈ మెయిన్స్ కోర్సులను,వైద్య విద్య ప్రవేశం కోసం నిర్వహించే నీట్ పరీక్షలకు ఆన్లైన్ ద్వారా శిక్షణ ఇప్పించడానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు. ఇందులో భాగంగా జిల్లా సంక్షేమ అధికారి నేతృత్వంలో అందరికీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పిల్లలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పిల్లలకు జాతీయస్థాయిలో పరీక్షలను సన్నద్ధం కావడానికి నాణ్యమైన శిక్షణను అందించడానికి ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి,కలెక్టర్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి పాఠశాలల ప్రిన్సిపాల్‌తో, స్పెషల్ ఆఫీసర్స్‌తో పిల్లల నమోదుని చేయించాలని సూచించారు. విద్యార్థులందరికీ మొదటి దశలోనే ఐఐటి,నీట్ లాంటి జాతీయ స్థాయి పరీక్షలకు సన్నద్ధం కావడానికి మెలకువలు నేర్పించాలని సూచించారు. ఇందులో భాగంగా ఈరోజు జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్‌లకి గణితము, సైన్సు, ఇంగ్లీష్, స్పెషల్ ఆఫీసర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బెంగళూరు నుంచి శిక్షణ సంస్థ ప్రతినిధులు ఆన్లైన్ ద్వారా మాడ్యూల్స్‌ని వివరించారు.ఈ కార్యక్రమంలో బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ పాఠశాలలో ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

# బండి సంజయ్ వివాహ దినోత్సవ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అపర్ణల వివాహ దినోత్సవ వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా జరిపారు. పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బండి సంజయ్ అపర్ణ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు.ఇలాంటి వివాహ దినోత్సవ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ కేకులు ఒకరినొకరు తినిపించుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని ప్రస్తుత అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో స్నేహితులు పదో తరతగతి వరకు కలిసి ఉంటారని, వారి బంధం విడదీయలేనిదని అన్నారు. అనంతరం వారికి విద్యాబోధనలందించిన అప్పటి ఉపాధ్యాయులను షాలువతో సన్మానించి ప్రతి ఒక్కరు గురువులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలాంటి గురువులతో గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు మానుకోండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



మా తాత తండ్రుల ఆస్తులను వెల్దండి నారాయణ దొంగ డాక్యుమెంట్స్ సృష్టించి ఎనిమిది మందికి అమ్ముకున్నాడని,అట్టివాటికి తమకు ఎలాంటి సంబంధం లేకుండా కొంతమంది పని కట్టుకొని తమపై సోషల్ మీడియాలో తప్పుడు చేస్తున్నారని పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు,మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్,గుండ్లపల్లి శ్రీనివాస్ ఆరోపించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో గుండ్లపల్లి పూర్ణచందర్,శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ గత వారం రోజులుగా తమపై సోషల్ మీడియాలో కొంతమంది పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.భూ కబ్జాలు చేశారని కావాలని తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మా తాత తండ్రుల ఆస్తులను మేము ఎవరికీ అమ్ముకోలేదని అట్టి స్థలాన్ని వెల్దండి నారాయణ అనే వ్యక్తి దొంగ డాక్యుమెంట్స్ సృష్టించి ఎనిమిది మందికి అమ్ముకున్నారని ఆరో పించారు. అట్టి స్థల ఆక్రమణపై తాము హైకోర్టును ఆశ్రయించామని హైకోర్టు తమకు ఫేవర్‌గా ఉన్నదని తెలిపారు. ఇప్పటికైనా తమపై బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలని లేకపోతే తాము చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వారి హెచ్చరించారు.

# అహల్యాబాయ్ హెూల్కర్ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



అహల్యాబాయ్ హెూల్కర్ 300వ జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పలువురు పుష్పగుచ్ఛంలు పెట్టి ఘన నివాళులర్పించారు. లోకమాత పుణ్యశ్లోక రాణి అహల్య బాయి హెూల్కర్ 300వ జయంతి వారోత్సవాలలో భాగంగా సిరిసిల్లలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద అహల్యాబాయి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తానండి గాంధీ చౌక్ వరకు అహల్య భాయ్ శోబయాత్ర చేపట్టారు.అహల్యాబాయ్ హెూల్కర్ జయంతి కమిటీ కన్వీనర్ మల్లారపు సంతోష్ రెడ్డి,కో కన్వీనర్ పల్లం అన్నపూర్ణ,బిజెపి పట్టణ అధ్యక్షులు దుమల శ్రీకాంత్, మాజీ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, కొనరావుపేట మండల అధ్యక్షుడు మిరియాలు కార్ బాలాజీ, మ్యాన రంప్రసాద్, బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నే హరీష, పట్టణాధ్యక్షురాలు వేముల వైశాలి, రోజా, లావణ్య తదితరులు పాల్గొన్నారు.




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com




# ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకునే విధంగా విద్యా బోధన జరగాలి

### - ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకునే విధంగా విద్యా బోధన జరగాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలనీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలో ధరూర్ క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్ ఉపాధ్యాయుల ఐదు రోజుల వృత్యంతర శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. దీనిలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యం అనుగుణంగా బోధన చేయాలనీ, విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండి ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని విధముగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి బీద మధ్యతరగతి ప్రజలు చదివే



పిల్లలను ప్రైవేట్‌కి దీటుగా ఉపాధ్యాయులు బోధన చేయాలనీ సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు కాలానికి అనుగుణంగా నూతన సాంకేతికత నేర్చుకొని,విద్య బోధన చేయాలనీ, గురువులు విద్యతో పాటు సంస్కృతి సాంప్రదాయాలు నేర్పుతూ చెడు అలవాట్ల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారనీ, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం, సైన్స్ ల్యాబ్‌లు మంజూరు చేయటం జరిగింది అన్నారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహం తోనే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారనీ, రాజకీయాల్లోకి రాకముందే జగిత్యాల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు స్వచంద సంస్థ ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము నాయక్, మాజీ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు, కోర్సు డైరెక్టర్ బాసిత్, ఎస్ ఓ రాజేష్, ఎస్ఆర్పి మనోహర్ చారి, ఉపాధ్యాయ సంఘం నాయకులు నరేందర్ రావు,ప్రసాద్ రావు, డి ఆర్ పి శివ ప్రసాద్, ఉపాధ్యాయులు కటకం నరేందర్, సూర్య నారాయణ, సంద రాజేందర్, గంగన్న, బాపు, రహీం, సంధ్య రాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ ఆవైలేబుల్ స్కూల్స్‌లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

2025-2026 సంవత్సరమునకు జగిత్యాల జిల్లాలో గల రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ బెస్ట్ ఆవైలేబుల్ స్కూల్స్‌లో 1వ తరగతి, 5వ తరగతిలో ప్రవేశము కోసం షెడ్యూల్డ్ కులాల విద్యార్థిని, విద్యార్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతికి 75 సీట్లు, 5వ తరగతికి 76 సీట్లు కేటాయించామన్నారు. 1 వ తరగతి నాన్ రెసిడెన్షియల్ స్కీంలో ప్రవేశము పొందిన విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యము ఉండదన్నారు. జగిత్యాల జిల్లాకు చెందిన వారై ఉండి వారి వార్షిక ఆదాయము రూ. 1,50,000 గ్రామ స్థాయి, పట్టణ స్థాయి వారికి రూ. 2,00,000 ల లోపు ఉండవలెనని తెలిపారు. 1వ తరగతిలో చేరే విద్యార్థి 2019 జూన్ 01 నుండి 2020 మే 31 మధ్య జన్మించినవారు మాత్రమే అర్హులన్నారు. విద్యార్థులను లాటరీ ద్వారా ఎంపిక చేస్తామన్నారు. సీట్ల కేటాయింపు రిజర్వేషన్ ప్రకారము కేటాయించబడునన్నారు. అగ్రికల్చర్ లేబర్, మొదటి తరం అక్షరాస్యత కలిగిన ఎస్సి కుటుం బాలకు 50 శాతం, అనాధ పిల్లలకు 20 శాతం, జోగిని పిల్లలకు 15 శాతం, బాండెడ్ లేబర్స్ 15 శాతం రిజర్వేషన్ ఉంటుందని, వీరు తహశీల్దారు సర్టిఫికెట్ జతపరచాలన్నారు. ఒక కేటగిరిలో విద్యార్థులు లేని మిగిలిన సీట్లు వేరొక కేటగిరి నుండి భర్తీ చేస్తామన్నారు. బాలికలకు 33% రిజర్వేషన్ వర్తించునన్నారు. దరఖాస్తులు జూన్ 2 నుండి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయము, సమీకృత జిల్లా అధికారుల సముదాయం, రూమ్ నెం. 127లో లభిస్తాయని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను తగు దృవీకరణ పత్రములతో కులము, ఆదాయము, నివాస, రేషన్ కార్డు, జనన తేది దృవీకరణ పత్రము, ఆదార్ కార్డు పత్రములతో జూన్16 సాయంత్రము 5.00 గంటల లోపు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయములో సమర్పించవలెనన్నారు. జూన్ 20 రోజున విద్యార్థిని, విద్యార్థులను లాటరీ ద్వారా ఎంపిక చేస్తామని, ఒక కుటుంబము నుండి ఒకరికి మాత్రమే ప్రవేశమునకు అర్హత ఉంటుందన్నారు. వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయములో సంప్రదించగలరని సూచించారు.



## నూతన ఎమ్మార్వోకు ఘన సన్మానం

**సూర్య కోరుట్ల రూరల్**



పట్టణానికి తాజాగా ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ కృష్ణ చైతన్యకు స్థానిక రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ, "ప్రజల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకొని, వాటి పరిష్కారానికి న్యాయమైన నిర్ణయాలు తీసుకోవడమే నా ప్రథమ కర్తవ్యం. వృద్ధులు, సామాన్యులు, మరియు బలహీన వర్గాలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తాను" అని అన్నారు. సన్మాన కార్యక్రమంలో యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్. సమాజ్‌వాదీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్, జమాతే ఇస్లామీ హింద్ కోరుట్ల అధ్యక్షులు ఇలియాస్ అహ్మద్ ఖాన్, ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్,రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎలిశెట్టి గంగారెడ్డి, టౌన్ అధ్యక్షులు శనగారపు రాజేష్, అబ్దుల్ బారి, అబ్దుల్ ఖయ్యూం, అదానాన్ షకీల్ ఇతర సంఘాల ప్రతినిధులు పాల్గొని నూతన ఎమ్మార్వోకు శుభాభినందనలు తెలిపారు.

## ఫెర్టిలైజర్ దుకాణలపై ఆకస్మిక తనిఖీ

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలంలో శనివారం మండల వ్యవసాయ అధికారి P. జ్యోతి సీడ్ ఫెర్టిలైజర్ దుకాణాలు తనిఖీ. నల్గొండ, తిప్పాపల్లి, హిమ్మత్ రావు పేట,గ్రామాలలో సీడ్ ఫెర్టిలైజర్ దుకాణాలను తనికి చేయడం జరిగింది. వానకాలం సమీపిస్తున్నందున సీడ్ స్టాక్ వెరిఫై చేయడం జరిగింది. డీలర్స్ తప్పకుండా రికార్డులు మెయింటేన్ చేయాలని, ఎప్పటికప్పుడు స్టాక్ అప్డేట్ చేసుకోవాలని అలాగే బిల్లులు సరిగా మెయింటేన్ చేయాలని తెలిపరు. పత్తి , వరి సీడ్స్ విత్తనాలను తనికి చేసి శాంపిల్స్ సేకరించడం జరిగింది. నాణ్యత పరీక్ష నిమిత్తం వాటిని సీడ్ టెస్టింగ్ ల్యాబ్, హైదరాబాద్‌కి పంపించడం జరుగుతుందని. పరీక్షలో ఏదైన నకిలీ వాని తేలితే సీడ్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించరు.



## ఆదికి మంత్రి పదవి రావాలని దేవాలయంలో పూజలు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని అంబారీపేట గ్రామంలోని ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జవ్వాజి రవి ఆద్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు మంత్రి వర్గ విస్తరణలో వేములవాడ ఎమ్మెల్యే కు మంత్రి పదవి రావాలని దేవునికి ప్రత్యేక పూజలు చేశామని తెలిపారు. ప్రజల్లో అంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గంను అభివృద్ధి బాటలో పయనింపజేస్తున్న బిసి బిడ్డ,ప్రజా నాయకుడు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మంత్రి వర్గ విస్తరణలో చోటు కల్పించాలని దేవున్ని కోరుతూ కొబ్బరి కాయలు కొట్టామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎ ఎం సి డైరెక్టర్ చీటి జగన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జవ్వాజి ఆదిరెడ్డి, రౌతు గంగారాం, తిక్క రవి, తోకల దేవయ్య, గంగ నర్సయ్య, శేరు రాజం, రాచమల్ల నవీన్, చిలుక వెంకటేష్, శంకర్ తదితరులు ఉన్నారు.

## సాయిరామ దేవాలయ కమిటీ నియామకం

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయ నూతన కమిటీని ప్రభుత్వం నియమించింది. దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ ఉత్తర్వుల ప్రకారము ఇట్టి దేవాలయమునకు రీనవేషన్ కమిటీ వేయగా అట్టి కమిటీ సభ్యుల బాలే నర్సయ్య, గడ్డం కిరణ్, నేమూరి భూమయ్య, పెంట అరవింద్, అల్లే సదాశివ్, నిమ్మల శ్రీనివాస్, రాచకొండ దేవరాజం, కోటగిరి నాగభూషణం, చిలివేరి విద్యాసాగర్ మొత్తం 9 మందితో కూడిన కమిటీ వేయగా శనివారం అట్టి కమిటీ సభ్యులను దేవాలయమునకు ఆహ్వానించి వారిని శాలువాలతో సత్కరించి కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల కాపీని వారికి ఇవ్వనైనదని దేవాలయ కార్య నిర్వహణ అధికారి కే.కాంత రెడ్డి తెలిపినారు.

## అంటరానితనం నిర్మూలనకు కృషి చేయాలి

**సూర్య పెగడపల్లి**



అంటరానితనం నిర్మూలనకు ప్రజల ప్రతి ఒక్కరు కృషి చేయాలని అధికారులు అన్నారు. మండలంలోని ఐతుపల్లి గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. కుల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కులవివక్ష చూపినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పౌరుని హక్కులు, కుల వివక్ష నిర్మూలన, పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఎంపీఓ మహేందర్, ఆర్ ఐ జమున, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి హనుమాన్ భక్త కళా భక్త బృందం చేయూత

**సూర్య ఎండపల్లి**



గత కొద్ది రోజుల కిందట సౌదిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బూట్ల రాజేందర్ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు శనివారం హనుమాన్ కళా భక్త బృందం సభ్యులు 22వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోనె గంగారెడ్డి, గోనె మాధవ రెడ్డి, బొమ్మర వేణి రాజేష్, తొంటి ఎల్లయ్య,బూరగడ్డ శ్రీనివాస్, తిగుళ్ల లక్ష్మారెడ్డి, గాజుల రాజేశం, నడిమెట్ల సత్తయ్య, మేనేని దేవేందర్ రావు, నడిగోట్టు తిరుపతి, తాటికొండ కిషన్ రావు, అడికం రాజేశం, అమరగొండ లచ్చయ్య,చింతల తిరుపతి, గుండేటి శంకరయ్యలు పాల్గొన్నారు.



### నిరుపేదలకు సొంతింటి కలను

# సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య జూలపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు అన్నారు. మండలంలోని పెద్దాపూర్, బాలరాజుపల్లె, కీచులాటపల్లె,కుమ్మరికుంట, కాచాపూర్ గ్రామలలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి గృహ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అలాగే రూ.1.35 కోట్ల నిధులతో సిసి రోడ్లు,డ్రైనేజీలు,ప్రహరీ గోడ, వివిధ కుల సంఘాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక



సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేశారన్నారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు.ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని దుర్వినియోగం చేయకుండా ఇళ్లను నిర్మించుకోవాలని,ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు.ఇండ్ల నిర్మాణ దశకు అనుగుణంగా నిధులు విడుదల అవుతాయని తెలిపారు. అనంతరం కుమ్మరికుంట సింగిల్ విండో వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలను పట్టించుకోకుండా ఇండ్లు మంజూరు చేయలేదని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు దశలవారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు.గతంలో తడిసిన వడ్లను సెంటర్లలో కొనుగోలు చేయించిన సందర్భం లేదని,తాను తడిసిన వడ్లను సైతం కొనుగోలు చేయించి మిల్లులకు తరలించమన్నారు ఎలాంటి కటింగులు లేకుండా వడ్లు కొనుగోలు చేసిన ఘనత తనదేనని అప్పటి పాలకులకు, తమకు



ఉన్న తేడాను గమనించాలని ఆయన కోరారు. ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్,సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,కొమ్మ పోచాలు,మాజీ జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, మాజీ సర్పంచులు దారబోయిన నరసింహం,కుంటూరి రాజయ్య, మాజీ ఎంపీటీసీ దండే వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లోక జలపతి రెడ్డి, గొట్టేముక్కుల రవీందర్ రెడ్డి,బండి స్వామి, సిరికొండ కొమురయ్య, తహసిల్దార్ స్వర్ణ, ఎంపీడీవో పద్మజ,ఎంపీఓ అనిల్ రెడ్డి, వ్యవసాయ అధికారిని ప్రత్యూష,ఆర్ఐ భవాని ప్రసాద్, పంచాయతీ రాజ్, హౌసింగ్ ఏఈలు,ఆయా పంచాయతీల కార్యదర్శులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జూన్ 30లోగా సీఎం ఓవర్సీస్ పథకం కోసం దరఖాస్తులు సమర్పించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు అర్హత కలిగిన మైనార్టీస్ విద్యార్థులు జూన్ 30లోగా ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసి జూలై 31 లోపు ఆన్ లైన్ దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి మొహమ్మద్ రంగారెడ్డి శనివారం తెలిపారు.తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్ అండ్ కమీషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలోని మైనారిటీ విద్యార్థులకు ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు పేద మైనార్టీస్ విద్యార్థులు విదేశీ యూనివర్సిటీలలో చదువుటకు ఇంజనీరింగ్‌లో 60 శాతం మార్కులు ఉండి పోస్టు గ్రాడ్యుయేట్ చేయుటకు, పి.జి.లో 60 శాతం మార్కులు వచ్చి డాక్టరేట్ చదువుటకు 2025 జనవరి 1 నుండి 2025 జూన్ 30 వరకు విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ తీసుకొన్న మైనార్టీస్ విద్యార్థులకు ముఖ్యమంత్రి ఓవర్ సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం మంజూరు కొరకై ఆన్ లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ధరఖాస్తు దారుని కుటుంబ సంవత్సర ఆదాయం 5 లక్షల లోపు ఉండాలని, అమెరికా, యు.కె., ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా దేశాలలోని యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉండాలని, మిగతా అర్హత వివరాలకు వెబ్సైట్ చూడాలని, www.telanganaepass.cgg.gov.inలో జూన్ 30 లోగా ఆన్ లైన్‌లో ధరఖాస్తు చేసుకొని, సంబందిత సర్టిఫికెట్స్ మూడు జతల జిరాక్స్ ప్రతులతో జూలై 31తేది సాయంత్రం 5 గంటల లోగా జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ, పెద్దపల్లి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల ఉపకార వేతనము/ఆర్థిక సహాయం రెండు విడతలలో, 60 వేల రూపాయల వరకు విమాన చార్జీలు చెల్లించబడతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి రంగారెడ్డి తెలిపారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండండి

**- పన్నూరులో వైద్య సిబ్బంది ర్యాలీ**

**సూర్య, సెంటినరీ కాలనీ**

చెడు అలవాట్లకు దూరంగా ఉండ లని రామగిరి మండలం పన్నూరు గ్రామంలో




శనివారం వైద్య సిబ్బంది, గ్రామ స్తులు, ర్యాలీ నిర్వహించారు. వరల్డ్ నో టొబాకో డే సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కోసం ర్యాలీ జరిగింది. పొగాకు, సిగరెట్, తంబకు, వల్ల కలిగే నష్టాలు, వాటి వల్ల కలిగే క్యాన్సర్, అనారోగ్య గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ పి కర్రావుల నవ్యశ్రీ, ఏ.ఏన్.ఎం జె.శారద, మన్నాల రాణి, ఆశవర్కర్ ఆశా, శిరీష పాల్గొన్నారు.

## సబ్సిడీపై జీలుగ విత్తనాలు

**సూర్య ఎలిగేడు**

ధూళికట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ధూళికట్ట ఆగ్రోస్‌లో సబ్సిడీ పై జీలుగ విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని ఎలిగేడు మండల వ్యవసాయాధికారి ఉమాపతి తెలిపారు. ఒక్కో బస్తా 30 కిలోలకు సబ్సిడీ మినహా రైతు రూ.2137.50లను చెల్లించి తీసుకోవాలని తెలిపారు. ఒక్క బస్తా రెండు ఎకరాల భూమికి సరిపోతుందన్నారు.కావలసిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం జీరాక్స్ ఇచ్చి తీసుకుపోవాలని తెలిపారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూన్ 2వ తేదీన రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబోతున్నట్లు ఎంపీడీవో భాస్కర రావు తెలిపారు. సోమవారం ఉదయం 9.15 గంటలకు కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సీజ్ చేసిన వాహనాల వేలం...


**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో జప్తు చేసిన పది వాహనాలను జూన్ 4వ తేదీన వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె. నాగేశ్వరరావు తెలిపారు. వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు జూన్ 4న ఉదయం 10 గంటలలోగా ధరావతు డబ్బులు డిపాజిట్ చేసి రసీదు తీసుకోవాలని, బహిరంగ వేలం జూన్ 4న ఉదయం 11 గంటలకు జరుగుతుందని మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళలో మద్య నిషేధ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సంప్రదించాలని పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ కె.నాగేశ్వర్ రావు పేర్కొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**సూర్య ధర్మారం**

ధర్మారం మండలం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం రోజున ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ సిఎం ఆర్ఎఫ్ చెక్కులను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లబ్దిదారులకు పంపిణీ చేశా



రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అయన అన్నారు.33 లక్షల 88 వేల 5 వందల రూపాయల విలువ గల ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరునా చెక్కులను,సుమారు 78 లక్షల రూపాయల విలువ గల 77 కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఎంఈఓ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల లకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను



సంబంధించిన పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసినట్లు మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ తెలిపారు. ప్రభు త్వం ప్రతి ఏడాది విద్యార్థులకు అందించే పాఠ్య పుస్తకాలు అన్ని పాఠశా లకు శనివారం మండల విద్యా వనరుల కేంద్రం నుండి ప్రారంభించినట్లు ఎంఈఓ తెలిపారు. ఇప్పటికే నోటు పుస్తకాలు సైతం అన్ని పాఠశాలలకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీలు, ఆయా పాఠశా లల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

## భూపాలపల్లి నుండి పెద్దపల్లికి ఆర్టీసీ బస్ నడపండి

**- ఆర్.టీ.సీ ఆర్.ఎంను కోరిన పర్సనల్ మేనేజర్ కావూరి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

భూపాలపల్లి నుండి పెద్దపల్లికి ఆర్టీసీ బస్ నడపవలసిందిగా వరంగల్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ విజయభానుకు శనివారం భూపాలపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి.మారుతి వినతి పత్రం అందచేసారు. ఆర్జీ-2,ఆర్జీ-3, అడ్రియాల ఏరియాల నుండి అనేకమంది కార్మికులు భూపా



లపల్లి ఏరియాకు బదిలీ అవుతున్నారు. సరైన బస్సు వసతి లేక టు వీలర్స్ పై విధులకు హాజరవుతున్నారు. రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. తీవ్ర గాయాల పాలవుతున్నారు. గైర్హాజరై ఉద్యోగాలు కోల్పోతున్నారు. రెండు జిల్లాల్లోనూ కుటుంబాల మధ్య సంబంధాలు ఎక్కువగా ఉన్నాయి. వారందరికీ ఉపయోగపడే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని కావూరి మారుతి వరంగల్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ వియభాను కోరుతూ వినతి పత్రం అందజేశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు మారుతి తెలిపారు.

### ఎంపీ ధర్మపురి అరవింద్ కృషితో

# కోరుట్లలో జవహర్ నవోదయ పాఠశాల

**సూర్య- కోరుట్ల**

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కృషితో కోరుట్ల పట్టణంలో జవహర్ నవోదయ పాఠశాల మంజూర అయిందనిబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి కృషితో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రెండు ప్రతిష్టాత్మకమైన కేంద్రీయ నవోదయ విద్యాలయలు మంజూరు అయ్యాయి అని అందులో ఒకటి జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేయడం అనేది ప్రతిష్టాత్మకమైన నిర్ణయం అని అర్వింద్ ధర్మపురికి కోరుట్ల నియోజకవర్గ ప్రజల తరుపుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఈ విద్యా సంవత్సరమే తాత్కాలిక భవనంలో తరగతులు నిర్వహించాలని జవహర్ నవోదయ ఉమ్మడి కరీంనగర్ ప్రిన్సిపల్ కు జవహర్ నవోదయల హైదరాబాద్ రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ గోపాలకృష్ణ ఉత్తర్వులు జారీ చేశారనీ, జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు కానున్న నవోదయ పాఠశాలకు కోరుట్ల పట్టణం శివారులో గల జంబిగద్దే ప్రాంతంలోని 923 సర్వే నెంబర్ లో 30 ఎకరాలు కేటాయించారని, ప్రస్తుతానికి



నవోదయ స్కూల్ విద్యా సంవత్సరం ఈ సంవత్సరం ప్రారంభం అవ్వడంతో తాత్కాలిక భవనంగా కోరుట్ల పట్టణంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ తో పాటు నెల క్రితం వరకు కొనసాగిన అగ్రికల్చర్ బీఎస్సీ హానర్స్ విద్యార్థులు ఉన్న భవనాన్ని కేటాయించడమే కాకుండా తాత్కాలి క భవనం మరమ్మత్తుల కోరకు తనయొక్క ఎంపీ నిధులనుండి 20 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సర్దుబాటు ఉత్తర్వులతో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం

### - సర్దుబాటు విరమించుకోవాలని ఎస్టీయు డిమాండ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని ఒక పక్క ఆదేశిస్తూ ప్రస్తుతం ఉన్న సంఖ్య ఆధారంగా సర్దుబాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేయడం సహేతుకం కాదని స్టేట్ టీచర్ యూనియన్ (ఎస్టియు) జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్ ,బైరం హరికిరణ్ విమర్శించారు. శనివారం జరిగిన ఒక సమావేశంలో మాట్లాడుతూ అభ్యసనా సామర్థ్యాలను పెంచాలని అందుకు ఉపాధ్యాయులే బాధ్యత వహించాలని చెప్పిన అధికారులు సర్దుబాటు పేరిట ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను లేకుండా చేయడానికి పూనుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ఏటేటా తగ్గిపోతుందని, ఈ సంవత్సరం నమోదు పెంపుకోసం సమిష్టిగా కృషి చేద్దామని చెప్పిన విద్యాశాఖ అధికారులు ఏకపక్షంగా సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వడం ఏమిటని



ప్రశ్నించారు. పాఠశాలలు ప్రారంభం కాకుండానే, విద్యార్థుల నమోదును పట్టించుకోకుండా జూన్ 13 నాటికే సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు.ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, తరగతికొక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, సంఘాలు కోరుతున్నా పట్టించుకోకుండా ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు పేరిట ఇతర పాఠశాలలకు తరలించాలనే నిర్ణయం ప్రాథమిక విద్యా రంగానికి గొడ్డలి పెట్టని, దానిని తక్షణమే విరమించుకోవాలన్నారు. జులై 31 వరకు ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఆగస్టు ఒకటి తరువాత సర్దుబాటు చేయాలని కోరారు. 10 మంది లోపు ఒక ఉపాధ్యాయుడు, 11 నుండి 60 మంది వరకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉండాలని ఆదేశించడం ఆశాస్త్రీయం అన్నారు. అనేక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 60 లోపే ఉంటుందని, ఉన్న ఉపాధ్యాయులను తొలగిస్తే తల్లిదండ్రులకు నమ్మకం ఎలా కలుగుతుందో అధికారులు ఆలోచించాలన్నారు. కనీసం 40 వరకు ఇద్దరు, 41 నుండి 60 వరకు ముగ్గురు, 61 నుండి 90 వరకు నలుగురు ఉండే విధంగా నిబంధనలు సవరించాలని ఎస్టియు డిమాండ్ చేసింది.

## ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ.మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు, బేకరీలు మరియు దాబాలలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాల ను మరియు నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికా రులు శని వారం తనిఖీ చేపట్టారు.సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు



బేకరీలు,టిఫిన్ సెంటర్లనీ అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ మరియు నిలువ ఉంచిన పదార్థాలను స్వాధీనం పరుచుకొని సుమారుగా 10,500/-రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు.దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేని యెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణా లు సీజ్ చేయడం జరుగుతుందనీ మరియు ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంట నే తీసుకోవాలనీ ఆయన తెలపడం జరిగింది. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి,పొడి,హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహ నాలకు అందించాలని తెలిపారు. లేనిచో SWM-2019 చట్టం ప్రకా రం జరిమానా విధించబడును.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్,బాలే అశోక్ లు,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది హేమంత్,జవాన్ రమేష్ మరియు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## గోవులను తరలించకుండ చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేయాలి

**సూర్య - కథలాపూర్**

అక్రమంగా గోవులను తరలించకుండా మండ లంలో చెక్ పోస్ట్ ను ఎర్పాటు చేయాలని శని వారం మండల బిజెపి అధ్యక్షుడు మల్యాల మారుతి ఆద్వర్యంలో పోలీసులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడు తూ మూగ జీవాలను బక్రీద్ పండగ పేరుతో ఇతర రాష్ట్రాలకు తరలిస్తు న్నారని, దానిని అరికట్టేందుకు మండలంలో చెక్ పోస్టును ఎర్పాటు చేయా లని వినతి పత్రం లో పేర్కొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నరెడ్ల రవి, కాశోజీ ప్రతాప్, కథలాపూర్ మహేశ్, గడ్డం జీవన్ రెడ్డి, గాంధారి శ్రీనివాస్, శ్రీకర్, శాంతారాం, గంగ మల్లయ్య తదితరులు ఉన్నారు.

## మాజీ జెడ్పిటిసి కి మాతృవియోగం

**సూర్య పెగడపల్లి**

మండల తాజా మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ నాయకుడు, కాసుగంటి రాజేందర్ రావు మాతృ వియోగం జరిగింది. జెడ్పిటిసి తల్లి ప్రమీల గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ ఆరోగ్యం క్షీణించి తుది



శ్వాస విడిచారు. కరీంనగర్ జడ్పిటిసి నివాసంలో కుటుంబాన్ని శనివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. విప్ వెంట పలువు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**సూర్య- కోరుట్ల**

నూతన తాహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ చైతన్య ను శనివారం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో పూల బొకేని అందజేసి శాలువాతో



సన్మానించారు. అనంతరం తాహసిల్దార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకొని సమస్య పరిష్కారానికి న్యాయమైన నిర్ణయాలు తీసుకోవడమే నా ప్రథమ కర్తవ్యమని వృద్ధులు సామాన్యులు బలహీన వర్గాలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఎ నయీమ్, ప్రధానకార్యదర్శి నాజుముద్దీన్, కార్యదర్శి దండవేని వెంకటేష్ ,సహాయ కార్యదర్శులు చెట్మెల్లి రంజిత్ గుప్తా ,ఏంబేరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దూమపానం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలి

### - జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ధూమపానం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచాలని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ అన్నారు. శని వారం ప్రపంచ ధూమపానం వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకొని



స్థానిక ఐడిఓసి కార్యాలయం నుండి ఐఎంఏ హాల్ వరకు ప్లకార్డులు చేతపట్టుకుని ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ధూమపానం వ్యతిరేక దినోత్సవం ప్రతి సంవత్సరం మే 31వ తేదీన జరుపబడుతుంది అన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ దినాన్ని ప్రవేశపెట్టిన ప్రధాన ఉద్దేశ్యం ధూమపానం అనేది కేవలం ఒక అలవాటు కాదు, అది మన ఆరోగ్యాన్ని నాశనం చేసే ఒక మానసిక, శారీరక బానిసత్వం అని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ శ్రీనివాస్, డాక్టర్ అర్చన, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ కోటగిరి సుధీర్, సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం, డిపిఓ రవీందర్, ఏ ఎం ఓ సత్యనారాయణ, ఆరోగ్య విస్తీర్ణం అధికారులు శ్రీధర్, రాజేశం, ఎన్ సి డి కోఆర్డినేటర్ లు మురళీధర్, శ్యామ్ ,హెల్త్ ఎడ్యుకేటర్ కటుకం భూమేశ్వర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ కు సన్మానం

**సూర్య మల్లాపూర్**

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మల్లాపూ ర్ తహశీల్దార్ గుగ్గిళ్ల రమేష్ గౌడ్ ని సర్వాయి పాపన్న రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో గౌడ సంఘ సభ్యులు



శనివారం మర్యాదపూర్వకంగా కలిసి షాలువతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సర్వాయి పాపన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామ గౌడ్ మాట్లాడుతూ..మండల ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు రామగౌడ్, జాతీయ సలహాదారులు పొన్నం రామ గౌడ్, ముద్దం సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షుడు బండి లింగస్వామి గౌడ్, ముద్దం శరత్ గౌడ్, ఎంబేర్ గౌడ్, రాజగౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో ప్రణవ్

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం రామకృష్ణపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గోటే రాజయ్య కుమారుడు ఇటీవల వివాహం జరిగింది. ఈ సందర్భంగా శనివారం నూతన వధువరులను హుజురాబాద్ కాంగ్రెస్



పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు హాజరై ఆశీర్వదించారు. అలాగే నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, గంగాడి రాజిరెడ్డి లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సాహెబ్ హుస్సేన్, కొమ్మిడి రాకేష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, రషీద్, చాడ రాజేందర్ రెడ్డి, గట్టయ్య, మేక వీరయ్య, గంగాడి రాజిరెడ్డి, శ్రీనివాస్, నాయకులు ఒరేం అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

## - కరీంనగర్ సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జీ లక్ష్మణ్ కుమార్



**సూర్య కరీంనగర్**

ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు అత్యుత్తమ సేవలు అందించినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఇందుకు గత 36 సంవత్సరాలుగా పలుచోట్ల పనిచేసి అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకొని పదవి విరమణ పొందిన రాజకుమార్ నిదర్శనమని తెలిపారు. కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దామ రాజ్ కుమార్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్‌లోని సప్తగిరి కాలనీలో ఓ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సమాచార శాఖలో పని చేయడం ఒక గొప్ప అదృష్టమని, ఈ శాఖలో పని చేయడం వల్ల అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తే భాగ్యం కలుగుతుందన్నారు. జూనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్ కరీంనగర్ కార్యాలయంలో వృత్తి నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వర్తించారని, అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. సౌమ్యుడిగా, వివాద రహితుడిగా తన పని తాను చేసుకుంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, ఇలా నిబద్ధతతో విధులు నిర్వర్తించేవారు చాలా అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. ఇన్ని రోజులు ఉద్యోగం పట్ల అంకితభావంతో పనిచేసిన రాజకుమార్ ఇకపై కుటుంబ సభ్యులతో మెదులుతూ ప్రశాంతమైన జీవనం సాగించాలని లక్ష్మణ్ కుమార్ సూచిం చారు. ఈ సందర్భంగా కరీంనగర్ సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, అధికారులు, సిబ్బంది రిటైర్డ్ అధికారులు, బంధుమిత్రులు రాజ్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజకుమార్‌తో ఉన్న అనుబంధము, ఆత్మీయ తను పలువురు అధికారులు, ఉద్యోగులు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జేఆర్ఈ ఉషారాణి, రిటైర్డ్ సీఐ ఏ సత్యనారాయణ, డిప్యూటీ ఇంజనీర్ నర్సింగ్ రావు, సమాచార శాఖ రిటైర్డ్ అధికారులు పూర్ణ చందరు, కనకయ్య, భూమయ్య, శంకరయ్య, చంద్రయ్య, కరీంనగర్ కార్యాలయ సిబ్బంది శ్రీధర్, శివాని, పీ చిట్టమ్మ, ఆయేషా, జగన్, బండారి భూమేష్, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దళిత ద్రోహి....

## - ఆయనకు పబ్లిసిటి కావాలి - మాకు పబ్లిక్ ప్రయోజనాలు కావాలి

## - వొడితల ప్రణవ్ బాబు



**సూర్య, హుజురాబాద్**

దళిత బంధు నిధులను తన గెలుపు కోసం ఎన్నికల సమయంలో ఆపించిన దళిత ద్రోహి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం ఆయన హుజురాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు దళితుల ఓట్ల కోసం దళిత బంధు నిధులను ఆపింది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఎమ్మెల్యేగా పోటీ చేసిన కౌశిక్ రెడ్డి అని ఆయన అన్నారు. ఇప్పుడేమో తాను దళితుల కోసం పోరాడుతున్నట్లు, తన పోరాటం వల్లనే దళితులకు నిధులు మంజూరు అయితున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నాడని అన్నారు. చంపినోడే సంతాప సభ పెట్టి ఏడ్చినట్లు ఉందని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రజలను కలుసుకునే వ్యక్తి కాదని, ఆయనకు ప్రజలు అవసరం లేదని కేవలం రీల్స్ చేసుకోవడమే గొప్పతనంగా భావిస్తాడని అన్నారు. అందుకే ఆయనను రీల్స్ స్టార్ అని, సూసైడ్ స్టార్ అని ముద్దుగా ఈ ప్రాంత ప్రజలు పిలుచుకుంటారని అన్నారు. ఆయనకు కావలసింది పబ్లిసిటీ అని, కాంగ్రెస్ ప్రభుత్వానికి, నాకు ప్రజల బాగోగులు మాత్రం కావాలని ప్రణవ్ బాబు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు లాంటి ప్రభుత్వ పథకాలే మాకు రక్షగా ఉంటాయని అన్నారు. చిల్లర ఆరోపణలు చేసే ముందు నియోజకవర్గంలో ఒక్క ఇల్లు అయినా పేదలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని, ప్రభుత్వం ప్రవేశ పెట్టే పథకాలు ప్రజలకు అందేలాగ నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సొల్లు బాబు, దశరథం, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు




**సూర్య కరీంనగర్**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని సీతారాంపురంలోని జిల్లా సెంట్రింగ్ ఓనర్స్ సొసైటీ భవనంలో చట్టాలపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొగాకు వాడకం వల్ల ఏర్పడే అనారోగ్య సమస్యల గురించి, పొగాకు వాడటం వలన ప్రతి సంవత్సరం క్యాన్సర్ రోగుల సంఖ్య పెరిగిపోతుందని క్యాన్సర్‌కు పొగాకు వాడటం ఒక ముఖ్య కారణమని తెలిపారు, బహిరంగంగా పొగ త్రాగడం నేరం అని చుట్టూ ప్రాకారం జరిమానా విధించే అవకాశం ఉందని,మైనర్‌లకు పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరం అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హాజరైన కార్మికులతో పొగాకు వాడటం నిర్మూలించుట కోసం ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా ఏ విధమైన చట్టపరమైన సమస్య తలెత్తిన న్యాయసేవాదికార సంస్థని సంప్రదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జితో పాటు లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, జేఏసీ అధ్యక్షుడు కన్నం లక్ష్మన్, వివిధ సంఘాల అధ్యక్షులు నారాయణ, మీస రాజయ్య, వివిధ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన యుప్ టివి అధినేత



**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో బొమ్మ సరోజన-అశోక్ గౌడ్‌ల కూతురు శిరీష - మహేష్ వివాహం శనివారం జరి గింది. కాగా వివాహనికి యూప్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటిసి దసారపు ప్రభాకర్, సమ్మిరెడ్డి, అమృత ప్రభాకర్, సమిడ్ల చిట్టి, మర్రి రవి, అప్పని కొమురయ్య, దసారపు లోకేష్, చందు, వంశీకృష్ణ, తోట్ల రాకేష్, మెడుదుల నాగరాజు, తాళ్లపెల్లి కుమారస్వామి, కోరే రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యసనాలనుండి వ్యాపకాలవైపు

**-డా. ఏవి గిరిసింహారావు**



**సూర్య కరీంనగర్**

ప్రపంచ పొగాకు నియంత్రణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జోనల్ హాస్పిటల్లో దృశ్యాత్మక అవగాహన కార్యక్రమం సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా.ఎవి గిరిసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పొగాకు రకరకాల రూపాల్లో బీడీ సిగరెట్లు గుట్కా పాన్ మసాలా విరివిగా లభించడంతో యువత మాత్రమేకాదు, కొంత మంది ఉద్యోగులు కూడా ఒత్తిడి, నిద్ర రాకుండా ఉండేందుకనే అపోహలతో పొగాకు ఉత్పత్తులు అలవాటు చేసుకుంటున్నారని, దానివలన చిన్న వయసులోనే గుండెపోటు, లంగ్ క్యాన్సర్, కాళ్ళలో మానని పుళ్ళు, కంటి చూపు మందగించడం వంటివి కలగటం గమనిస్తున్నామని ముఖ్యంగా డ్రైవర్స్‌కి ఈ అలవాట్లతో ఆరోగ్యంతో పాటు ఉద్యోగానికి కూడా భంగం వాటిల్లుతుందని హెచ్చరించారు. వ్యసనాలనుండి వ్యాపకాలకు మళ్ళాలని సూచించారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ టౌన్**




స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినంను పురస్కరించుకొని "సే నో టు టొబాకో" అనే నినాదంతో ముదిరించిన వాల్ పోస్టర్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ ఆవిష్కరించినట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ధూమపానం ఇతర పొగాకు అలవాట్ల బారిన పడి యువత చెడు మార్గంలో ప్రయాణిస్తున్నారు, ఈ విషయమై తల్లిదండ్రులు, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ప్రపంచం మొత్తం మీద ప్రతి సంవత్సరం 80 లక్షల మంది పొగాకు ఉత్పత్తులు వాడడం వల్ల చనిపోతున్నారని ఒక సర్వే ద్వారా తెలుస్తున్నది. దీనిని అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒక్కరు పై ఉన్నది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, ఏసిఓ సంపత్ కుమార్, ఏం శ్రావణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, బి.మహేష్ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# మన ఊరి పిల్లలను - మన ఊరి బడిలో చేర్పిద్దాం

**సూర్య, చొప్పదండి**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచుటకై తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,మండల అధ్యక్షులు ఎల్లయ్య రాగంపేటలో చేపట్టిన బడిబాట ప్రచారానికి రాగంపేట మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ మామిడి లతా రాజేశం సంపూర్ణ మద్దతును ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను తెలియజేసే కరపత్రాన్ని ముద్రించి రాష్ట్రవ్యాప్తంగా టీఎస్ యుటిఎఫ్ ప్రచార బడిబాట ప్రచారాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామంలోని విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలిసి కరపత్రాలు అందించి మన ఊరి పిల్లలు మన ఊరి బడిలో చేర్పిద్దామని తల్లిదండ్రులను కోరారు.ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి పార్టీలకతీతంగా కలిసి వస్తామని,ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన గుణాత్మక బోధనతోపాటు, విద్యార్థుల సంపూర్ణ వికాసాభివృద్ధి సాధ్యం అన్నారు.

# అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు

**సూర్య, వీణవంక**



అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అతిథి డెవలపర్స్ అధినేత, కాంగ్రెస్ పార్టీ యువ నేత కొమ్మిడి రాకేష్ రెడ్డి అన్నారు. వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన నల్లగొండ భాగ్యమ్మ, పిల్లి పద్మ, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన దర్శనాల హేమత్, ఉండాడి పోచమ్మలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా శనివారం భూమి పూజ చేశారు. విడతల వారీగా ఇందిరమ్మ ఇల్లు అర్హులకు అందుతాయని, ఎవరు అధైర్య పడవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కొండల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, సతీష్ గౌడ్, వీణవంక యూత్ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, కండే మహేందర్, విద్యాసాగర్, ఎలబాక గ్రామ శాఖ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, గ్రామ కార్యదర్శి సురేష్, ఇందిరమ్మ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యల సంత పట్టించుకోండి కొంత

**- రోడ్లపై వారపు సంత నిర్వహణ - అడుగడుగునా ట్రాఫిక్‌కి అంతరాయం**

**- వాహనదారులకు తప్పని తిప్పలు - ప్రత్యున్మయ చర్యలు చేపట్టాలని స్థానికుల డిమాండ్**

**సూర్య,ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలం చిన్నపాటి పట్టణం తలపిస్తుంది. కామారెడ్డి,సిద్దిపేట, దుబ్బాక నగరాలకు ఈ ఊరి మీదుగా వెళుతుంటారు. అధిక సంఖ్యలో గ్రామాలు ఈ రహదారి గుండెనే ఉన్నాయి. అయితే అక్కడ ఆదివారం వరకు సంత జరుగుతోంది. పంటలు పండించిన రైతులు, వ్యాపారస్తులు వస్తుంటారు. ఆదివారం జరిగే వరకు సంతకు ఇరుగుపొరుగు గ్రామాలనుంచి ప్రజలు అధిక సంఖ్యలో వస్తారు. ముస్తాబాద్ మండలంలో వారపు సంతకు కూరగాయల మార్కెట్ భవనం ఉన్న,అక్కడ నిర్వాహణ లేక వ్యాపారస్తులు ,రైతులు రోడ్డుపైకి వచ్చి కూరగాయలు విక్రయిస్తుంటారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు రద్దీగానే ఉంటుంది. రోడ్లపై కూరగాయలు కొనుగోలు చేసేందుకు వచ్చిన ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. అంతేకాకుండా అటుగా వెళ్లే భారీ వాహనాలు ట్రాఫిక్ లో ఇరుక్కుపోయి కొంత సమయం తరబడి వేచి ఉండవలసిన పరిస్థితి. ఇక కార్లు బైకుల పరిస్థితి అయితే ఇంకా చెప్పనక్కర్లేదు. ఆదివారం సాయంత్రమైతే ముస్తాబాద్ మండలంలో వాహనాల హారన్ మోత మోగిపోతుందంతే.

**- కుప్పలు తిప్పలుగా చెత్త...**

ముస్తాబాద్ మండలంలో ఆదివారం నిర్వహించే వారపు సంతలో చెత్తాచెదారం ఎక్కడికక్కడ పేరుకుపోతుంది. రోడ్ల పైన కూరగాయల చెత్త ఉండడంతో వనరాలు గుంపులు గుంపులుగా వచ్చి రోడ్ల పైన నడిచే ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇప్పటికే ఉన్న కూరగాయల మార్కెట్ భవనంలో ఎలాంటి నిర్వహణ లేకపోయింది. కొనుగోలుదారులను ఆకర్షించేందుకు వ్యాపారస్తులు,రైతులు రోడ్లపై తట్టల్లో కూరగాయలు విక్రయించేందుకు మక్కువ చూపుతున్నారు. కూరగాయల మార్కెట్ భవనంలో సరైన నిర్వహణ ఏర్పాట్లు చేయాలని స్థానికుల చిరకాల కాంక్ష.

**- కనిపించని అధికారుల చర్యలు...**

రోడ్లపైనే వారపు సంత నిర్వహించి అటు వాహనాదారులకు స్థానిక ప్రజలకు ఇబ్బంది పడుతున్న గ్రామపంచాయతీ అధికారులు నుంచి చర్యలు లేకపోవడాన్ని స్థానికులు తప్పుపడుతున్నారు. రద్దీగా ఉండే క్రమంలో దొంగతనాలు,పిక్ ప్యాకెటింగ్ అగైత్యాలు వంటివి జరిగే అవకాశం ఉంది.అందులోనూ అధికంగా ట్రాఫిక్ సమస్య అన్ని తెలిసిన గ్రామపంచాయతీ సమన్వయంతో సంత నిర్వహణపై ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**- ఇబ్బంది లేకుండా చూడాలి...**

**ఎదునూరి కర్ణాకర్, డ్రైవర్**



రైతులు వ్యాపారులు రోడ్ల పైన ఎవ్వరికి ఇబ్బంది లేకుండా వారపు సంతను నిర్వహించాలి. రోడ్డుపైన క్రయ విక్రయాలు జరిపితే అందరికీ ఇబ్బంది. ఈ ఇబ్బందులు లేకుండా రైతులు, వ్యాపారులు అర్థం చేసుకోవాలి.

**- రోడ్లపై సంత లేకుండా చూడాలి...**

**సామాజిక కార్యకర్త చింతోజి బాలయ్య**



అధికారులు రోడ్లపై సంత లేకుండా చూడాలి. కూరగాయల మార్కెట్ ఉన్న భవనంలోని వారపు సంత నిర్వహించేలా చూసుకోవాలి. ఎవరికి ఇబ్బంది లేకుండా ఈ వారపు సంత నిర్వహించే చర్యలు చేపట్టాలి.

# సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీ చర్యలు

**- పారిశుద్ధ్యం, శుభ్రమైన తాగునీటి సరఫరాపై దృష్టి పెట్టాలి**

**- "వనమహోత్సవం" విజయవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వానాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్యంపై తగిన దృష్టి పెట్టాలని, నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ఆదేశించారు. దోమల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరాపై దృష్టి పెట్టాలని, నీటి నమూనాలను ఎప్పటికప్పుడు పరీక్షించి క్లోరినేషన్ వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీటి కలుషితం కారణంగానే ఎక్కువ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేయాలని అన్నారు. గత సంవత్సరం ఎక్కువ వ్యాధులు ప్రబలిన గ్రామాలు, వార్డులను గుర్తించి ఈ సీజన్లో జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఎక్కడైనా డెంగీ కేసులు నమోదు అయితే ఆ ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై శుక్రవారం సభ ద్వారా, స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.

**- "వనమహోత్సవం" విజయవంతం చేయాలి**

జిల్లాలో అనువైన అన్ని ప్రదేశాల్లో మొక్కలు నాటి మన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. వన మహోత్సవం నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా జూన్ మొదటి వారం నుండి జిల్లాలో మొక్కల పెంపకానికి అనువైన స్థలాలను గుర్తించాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలలు ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాలు, ఇతర అనుమైన చోట్లలో విస్తృతంగా మొక్కలు నాటాలని అన్నారు. ఎంపీడీవోలు, తహసిల్దార్లు, అన్ని శాఖల అధికారులు నిర్దిష్ట లక్ష్యం ప్రకారం మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలని అన్నారు. మునగ, జామ, బొప్పాయి, నిమ్మ వంటి మొక్కల తో పాటు కానుగ మొక్కలు, వివిధ రకాల పండ్ల మొక్కలు నాటాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు పంట వ్యర్థాలను కాల్చివేస్తున్న సమయంలో ఏపుగా పెరిగిన చెట్లు కూడా ఆహుతి అవుతున్నాయని, దీని నివారణకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. అవసరమైన మొక్కలను సరఫరాకు సిద్ధం చేయాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు.

**- రాష్ట్ర అవతరణ వేడుకలకు ఏర్పాట్లు**

జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో వేడుకలకు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రోటోకాల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలను వివరించే వివిధ శాఖల శకటాలు, స్టాళ్ల ప్రదర్శన చేయాలని ఆదేశించారు. వేడుకలకు వచ్చిన ప్రజలకు తాగునీటి సరఫరా చేయడంతో పాటు వైద్య బృందం అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, డీఎఫ్ఓ బాలమణి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భూ భారతిపై రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఐ.డి.ఓ.సి మీటింగ్ హాల్లో శనివారం రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ భూ భారతి సమీక్ష సమావేశం నిర్వహించారు. జూన్ 3 నుండి 20 వరకి జగిత్యాల అన్ని మండలాల్లో ఊరూరా జరిగే భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో అన్ని రకాల భూ సమస్యలని పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశానికి ముందే రెండు రోజులు గ్రామాల్లో ప్రచారం చేసి, దరఖాస్తు ఫారంలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. తహసిల్దార్, నాయబ్ తహసీల్దారు రెండు టీంలుగా ఏర్పడి ఎప్పటికపుడు అన్ని రకాల భూ సమస్యలను పరిశీలించి విచారణ చేసి తగు ఉత్తర్వులు జారీ కోసం నిర్దేశిత సమయంలో నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టరు బీ.ఎస్.లత, జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవోలు, జగిత్యాల జిల్లా మండలాల తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్ధావార్లు పాల్గొన్నారు.

## కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి**

**- తిప్పాపూర్ గోశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడాతు అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి చెందాయని తెలిపారు. మిగతా ఏ కోడెలు మృతి చెందలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అనవసరపు అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. పశు వైద్యాధికారులు అంజిరెడ్డి, రాహుల్, అభిలాష్, సాహితి, దీప్తి ఆద్వర్యంలో కోడెలకు నిరంతరం వైద్యం అందిస్తున్నామని తెలిపారు.కోడెల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. నిత్యం పచ్చి గడ్డి పెట్టాలని, గోశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. త్వరలో కోడెల పంపిణీకి తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

## హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపనలు చేసిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, ఎమ్మెల్యే

**సూర్య బోయినపల్లి**



మండలం వెంకట్రావుపల్లి వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శనివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శంకు స్థాపన చేశారు. వెంకట్రావుపల్లి నుండి జెగ్గారావుపల్లికి వెళ్లే రోడ్డులో రూ. 3 కోట్ల 5 లక్షల 90 వేలతో హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టానున్నారు. అంతకుముందు స్థానికి బస్ స్టాండ్ వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి స్థానిక బీజేపీ నాయకులు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బోడిగ శోభ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పిన ప్రమాదం

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్నటువంటి భారీ చింత వృక్షం శుక్రవారం రాత్రి వీచిన గాలికి కూలింది.చెట్టు కింద ఉన్న రెండు జీపులు ధ్వంసం అయ్యాయి. జీపుల్లో ప్రయాణికులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు అన్నారు.చాలా ఏళ్లనాటి వృక్షాలను తొలిగించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని జీపు యజమానుల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్టులకు టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ గుర్తింపు కార్డుల పంపిణీ

**సూర్య జగిత్యాల**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా సమన్వయ, ఎన్నికల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో పనిచేస్తున్న పలువురు జర్నలిస్టులకు గుర్తింపు కార్డులను అందజేశారు.శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టలకు గుర్తింపు కార్డులను అంద జేశారు. ఈసందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సంజీవ రాజు మాట్లాడుతూ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టలు తమ సంస్థ గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు సమర్పించి యూనియన్ నిబంధనల ప్రకారం సభ్యత్వం పొంది జర్నలిస్టుల హక్కులు, సమస్యలకై జాతీయ స్థాయిలో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ చేస్తున్న పోరాటాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జగిత్యాల జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు ఆముద లింగారెడ్డి,రాగం రమేష్,రేణికుంట శ్రీనివాస్ యూనియన్ నాయకులు అనంతుల కాంతారావు, మేన్నేని రవీందర్ రావు, తిరునగరి శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, కె. రాజశేఖర్, మాణిక్యం గంగాధర్ పాల్గొన్నారు.

## దేవాలయాలు , చారిత్రక కట్టడాలు, ధర్మశాలలను

# నిర్మించిన మహారాణి అహల్య బాయి హోల్కర్

**- మాజీ మేయర్ సునీల్ రావు - బిజెపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**సూర్య కరీంనగర్**

మహారాణి అహల్య బాయి హోల్కర్ 300 వ జయంతిని పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్లోని తెలంగాణ చౌక్ నుండి కరీంనగర్ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రోజున ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి నాయకులు , మాజీ మేయర్ సునీల్ రావు మహారాణి అహల్య బాయి జయంతి సందర్భంగా వారికి బిజెపి వినయ పూర్వక నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. అహల్య బాయి గొప్ప భారత మహారాణి అని కొనియాడారు. అహల్య బాయి 1767 నుండి 1795 వరకు 28 సంవత్సరాలు మాల్వాను పాలించారన్నారు. తన పాలనలో, 70 సంవత్సరాల జీవితంలో కాశీ నుండి కన్యాకుమారి వరకు, భారతదేశమంతటా అనేక దేవాలయాలు , సత్రాలు, ధార్మిక కేంద్రాలు , చారిత్రక కట్టడాలను దాదాపుగా 157 పుణ్య తీర్థాలలో, ప్రసిద్ధి క్షేత్రాలలో కేంద్రాలు ఏర్పాటుచేసిన ఘనత అహల్య భాయి హోల్కర్ ది అన్నారు. ఆక్రమ




ణదారులచే ధ్వంసం చేయబడిన అనేక ఆలయాలను పునరుద్ధరించారని , అందులో ముఖ్యంగా కాశీ విశ్వేశ్వర ఆలయం, సోమనాథ్ , కేదార్నాథ్ , గయా, ప్రయాగ , శ్రీశైలం , రామేశ్వరం , పూరి జగన్నాథ్ , బద్రీనాథ్ , నాసిక్ లాంటి అనేక పుణ్యక్షేత్రాల తో పాటు అనేక దేవాలయాలు ఉన్నాయన్నారు. వేల సంఖ్యలో దేవాలయాలు పునర్ నిర్మించినప్పటికీ మహారాణి అహల్య బాయి ఆదర్శమైన నిరాడంబరమైన వ్యక్తిగత జీవితాన్ని గడిపారని అవునా పేర్కొన్నారు. మహారాణిగా మహేశ్వర్ లోని కూటలో కాకుండా చిన్న నివాసంలో నివసించేదని, నేలపై పడుకునేదని, నిత్యం శివనామ స్మరణ చేసిన వారిని తెలిపారు. . దానధర్మములతో వారసత్వంగా వచ్చిన ఆస్తులను ఖర్చు చేస్తూ ఆనాటి ప్రజల ఆదరణ పొంది, మన్నలనలను , పూజలను అందుకున్న ఏకైక మహారాణి అహల్య బాయి హోల్కర్ అని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. మహారాణి అహల్య బాయి చరిత్రను ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా నేటితరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్, ఓబీసీ మోర్చజిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్ పుప్పాల రఘు , దండు కొమురయ్య , నాంపల్లి శ్రీనివాస్ , రాపర్తి ప్రసాద్ , జాడి బాల్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి , దుబాల శ్రీనివాస్ బండ రమణారెడ్డి , లడ్డు ముందాడా , శ్రీనివాస్ , ఉగులే సుధాకర్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ , బండ సుమ , శిల్పా వేదం , గాయత్రి , గాజుల సప్న తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపి మాధవిని కలిసిన వివిధ సంఘాల నాయకులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ఏసిపి గా పదవి బాధ్యతలు స్వీకరిం చిన వాసం శెట్టి మాధవిని శని వారం పలు సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఏసిపి ని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు, రాజేందర్, భాస్కర్, ధనవర్ష రాజు, మైకల్ రాజేందర్, సమ్మయ్య, చింత శ్రీనివాస్, తులసి లక్ష్మణమూర్తి, రమాదేవి, కుమార్, శ్రీధర్, అనిల్, బిసి సిటిజన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్య క్షులు చందుపట్ల జనార్ధన్, ఉపాధ్యక్షులు ఆలేటి రవీందర్, ప్రధాన కార్య దర్శి సందెల వెంకన్న, కోశాధికారి ఆకుల సదానందం, కార్యదర్శి ఉప్పు శ్రీనివాస్ పటేల్, సభ్యులు మాజీ సర్పంచ్ పరంధాములు, తాటిపాముల కనకయ్య, సాగర్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, బుర్ర కుమార్ గౌడ్, ట్రస్మ మండల అధ్యక్షులు వకులాభరణం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పారెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి దాసరి కోటేశ్వర్, ట్రస్మా నియోజకవర్గ ఇంచార్జి బద్దుల రాజ్ కుమార్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు కు దూరంగా ఉండండి

# ఆరోగ్యాన్ని కాపాడుకోండి

**- కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి**

**సూర్య కొత్తపల్లి**



ప్రపంచ పొగాకు దినోత్సవం సందర్భంగా యువతకు ప్రజలకు పొగాకు కు దూరంగా ఉండండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి అని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. పొగాకు ఎక్కువగా సేవించడం వల్ల అనారోగ్యం పాలు అవుతారని అది క్యాన్సర్ కారక ఇబ్బందులకు గురిచేస్తుంది అని తెలిపారు. పొగాకు తీసుకుని తమ యొక్క కుటుంబాన్ని బజారున పడి వేయవద్దు అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పొగాకుకు ధూమపానానికి కు దూరంగా ఉండాలని సేవించవద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## మన ఊరి పిల్లలను - మన ఊరి బడిలో చేర్పిద్దాం

**- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి**

**- యుటిఎఫ్ బడిబాట ప్రచారానికి మద్దతు**

**సూర్య చొప్పదండి**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచుటకై తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,మండల అధ్యక్షులు ఎల్లయ్య రాగంపేటలో చేపట్టిన బడిబాట ప్రచారానికి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాగంపేట మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ మామిడి లతా రాజేశం సంపూర్ణ మద్దతును ప్రకటించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను తెలియజేసే కరపత్రాన్ని ముద్రించి రాష్ట్రవ్యాప్తంగా టీఎస్ యుటిఎఫ్ ప్రచార బడిబాట ప్రచారాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామంలోని విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలిసి కరపత్రాలు అందించి మన ఊరి పిల్లలు మన ఊరి బడిలో చేర్పిద్దామని తల్లిదండ్రులను కోరారు.ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి పార్టీలకతీతంగా కలిసి వస్తామని,ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన గుణాత్మక బోధనతో పాటు, విద్యార్థుల సంపూర్ణ వికాసాభివృద్ధి సాధ్యం అన్నారు.తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి తమ పిల్లలపై ఒత్తిడిని,తమపై ఫీజుల భారాన్ని తగ్గించుకోవాలని సూచించారు.

## బీసీ ఏ కులాలను తిరిగి చేర్చే విషయాన్ని బీసీ కమిషన్ పునరాలోచించాలి

**- బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్**

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని 26 బీసీ కులాలను తీసివేశారని కానీ నేడు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ తిరిగి వాటిని చేర్చాలని చూస్తుంది అని కావున బిసి కమిషన్ పునరాలోచించి ఉప కులాలను చేర్చకుండా నిర్ణయం తీసుకోవాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ కోరారు. తీసివేసిన కులాలను మళ్లీ కలపడం వల్ల బీసీ ఏ లోని చాలామంది తీవ్ర ఇబ్బందులకు అనేక రకాలు గా గురవుతారని తక్షణమే దానిపై కఠినంగా ప్రభుత్వం వ్యవహరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున దీనిపై ఉద్యమం తీసుకు వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయ వాది అతికం రాజశేఖర్ గౌడ్, వంశీ, గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

**సూర్య జమ్మికుంట**



పోగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ చందు పర్యవేక్షణలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య సిబ్బంది పొగాకు వ్యతిరేక దినోత్సవం అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆరోగ్యశాఖ సిబ్బంది ధూమపానం చేయడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను సిగరెట్ వినియోగం వల్ల వచ్చే నష్టాలను పొగాకు ఒక జీవిత మే కాకుండా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది భారత ప్రభుత్వం పొగాకును కొన్ని బహిరంగ ప్రదేశాల్లో వినియోగించడం నిషేధించింది అందుకే ప్రతి సంవత్సరం పొగాకు, ధూమపానం చేయడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించేందుకు మే 31 తేదీన పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారు. పొగాకు వినియోగాన్ని తగ్గించుకుంటూ పోవడమే ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యమని పొగాకును వినియోగించడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు కలుగుతాయో అంతేకాకుండా పొగాకును వాడడం వల్ల భవిష్యత్తు తరాలకు ఎలాంటి నష్టాలు జరుగుతాయో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ అవగాహన ర్యాలీలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ డాక్టర్ సంధ్యారాణి,డాక్టర్ చందన, డాక్టర్ మహోన్నత పటేల్, డాక్టర్ పరహానుద్దీన్,డాక్టర్ హిమబిందు,డాక్టర్ సంధ్య, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ,కుసుమ కుమారి, సదానందం మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది నరేందర్ ,సరళ, వనజ, సావిత్రి ,సాజిదా పర్వీన్, రాధా ఆశాలు పాల్గొన్నారు

## వాకింగ్ ట్రాక్ పనులను ప్రారంభించిన ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో పది లక్షల రూపాయల వ్యయం తో నిర్మిం చబోయే వాకింగ్ ట్రాక్ పనులకు శనివారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా హుజురాబాద్ వాకర్స్ ఎదురు చూస్తున్న ట్రాక్ పనులకు 10 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. వాకింగ్ ట్రాక్ తో పాటు రెండు వైపు లా గేట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, ఏఈ సాంబరాజు, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, నాయకులు వడ్లూరి విజయ్ కుమార్, గూడూరు స్వామి రెడ్డి, కేతిరి లక్ష్మారెడ్డి, సొల్లు బాబు, పుష్పలత, మేకల తిరుపతి, కొల్లూరు కిరణ్, దశరథం, ఖాలీద్, శ్రీనివాస్, జమదగ్ని, సందమల్ల నరేష్, బాబు, తాళ్లపల్లి రమేష్ గౌడ్, ఎర్ర రవీందర్, చంద్రశేఖర్, నరేష్, రవీందర్ రెడ్డి, ఉమా శంకర్, వాకర్స్ అధ్యక్షుడు కొమురవెల్లి హరిప్రసాద్, కార్యదర్శి మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల బకాయిలపై నిరసన



**సూర్య గన్నేరువరం**

మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు గత ఏడు వారాలుగా కూలి డబ్బులు అందకపోవడంతో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ నేపథ్యంలో శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించరు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడతు గతం లో పని చేసిన తర్వాత పది లేదా పదిహేను రోజులు కు కూలీ డబ్బులు పడేవి ఇప్పుడు ఏడు వారాలు గడుస్తున్నా పని డబ్బులు రావడం లేదు అని మండిపడ్డారు నిత్య అవసరాల కొరకు మహిళలు అనేక ఇబ్బందులు కు గురి అవుతున్నారు ఎండకు తీవ్ర ఇబ్బందులు గురి అవుతూ పని చేస్తున్న కనీసం వారికీ కనీసం వసతులు లేకున్నా పనిచేసారు అని అన్నారు కొన్ని గ్రామాలలో జాబ్ కార్డ్ డిలీట్ అవుతున్నాయని పని కోసం పాలు మార్లు సంబందిత అధికారులు కు చెప్పుకున్న పట్టించుకోవడం లేదు అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే కూలీ డబ్బులు జమ చేయాలనీ అన్నారు లేనిపక్షం లో కార్యాలయం ముట్టడి చేస్తామన్నారు ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి చొక్కాల శ్రీశైలం జిల్లా నాయకులు కాంతలా అంజిరెడ్డి సహాయ కార్యదర్శులు పిప్పల కనుకయ్య కూన మల్లయ్య యువజన నాయకులు మొల్గురి ఆంజనేయులు గుండ్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి బోయిని తిరుపతి బోయిని మల్లయ్య దామా సంపత్ కూన ఎల్లయ్య ఎండీ నాయ్యిమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ వైద్యం వికటించి మహిళ మృతి

## - న్యాయం చేయాలని బాధితుడు కలెక్టర్‌కు పిర్యాదు

## - జిల్లా వైద్యాధికారుల విచారణ - క్లినిక్ సీజ్ కేసు నమోదు

**సూర్య, కోనరావుపేట**

ఆర్ఎంపి నిర్లక్ష్య వైద్యం ఓ మహిళ నిండు ప్రాణాన్ని బలికొంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన వంగపల్లి శంకర్ పెట్రోల్ బ్యాంకులో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. శంకర్ భార్య వంగపల్లి రేణుక (35) ఆగస్టు 21న తనకు ఒంట్లో బాగాలేదని గ్రామానికి చెందిన ఆర్ఎంపి లక్ష్మీనారాయణకు చెప్పడంతో ఇంటికి వెళ్లి గ్లూకోజ్ పెట్టి ఇంజెక్షన్లు వేయడంతో రేణుక వెంటనే వాంతులు చేసుకుంది. మళ్ళీ విరుగుడుకు ఇంజెక్షన్లు వేయగా రేణుక స్పృహ తప్పి పడిపోయింది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఆర్ఎంపీ రేణుకకు గుండెపోటు, ఫిట్స్ వచ్చాయని తానే స్వయంగా సిరిసిల్ల హాస్పటల్



కు తరలించగా అక్కడ వైద్యులు ఏమైనా వైద్యం చేశావా అని ఆర్ఎంపీని ప్రశ్నించిన ఏమీ చేయలేదని వైద్యులను తప్పుదోవ పట్టించాడు. దీంతో చికిత్స పొందుతూ రేణుక మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. రేణుక అంత్యక్రియలు ముగిసిన తర్వాత శంకర్ తన పిల్లలను ఏం జరిగిందని అడగగా డాక్టర్ అంకుల్ వచ్చి మమ్మీకి గ్లూకోజ్ ఎక్కించాదని, ఏవో ఇంజక్షన్లు ఇవ్వడంతో మమ్మీకి వాంతులు చేసుకుని పడిపోయిందని తెలిపారు. ఆర్ఎంపీకి ఫోన్ చేసిన స్పందించకపోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఆర్ఎంపీ లక్ష్మీనారాయణను స్టేషన్‌కు పిలిపించగా తాను ఎలాంటి వైద్యం చేయలేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడు. దీంతో గ్రామానికి చెందిన పలువురు పెద్దమనుషులు ఇరువురితో మాట్లాడి బాధితుని ఇంటికి వెళ్లి తాను వైద్యం చేయడం వలన రేణుక మృతి చెందిందని ఆర్ఎంపి ఒప్పుకున్నట్లు బాధితుడు తెలిపాడు. దీంతో విషయాన్ని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తానని బాధితుడు చెప్పడంతో పెద్ద మనుషులు ఫిర్యాదు చేయవద్దని తర్వాత ఇబ్బందులకు గురవుతావని బెదిరించారని బాధితుడు శంకర్ వాపోయాడు. తన భార్య మృతికి కారణమైన ఆర్ఎంపీపై చర్యలు తీసుకోవాలని ఇటీవల కలెక్టర్‌కు పిర్యాదు చేశాడు.



కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రోగ్రాం అధికారులు విచారణ చేపట్టారు. లక్ష్మీనారాయణ నిర్లక్ష్య వైద్యంతోనే వంగపల్లి రేణుక ఇంజక్షన్ వికటించి మృతి చెందిందని డీఎంహెచ్ ఓ రజిత తెలిపారు. పోలీసుల సమక్షంలో ఆర్ఎంపి లక్ష్మీ నారాయణపై కేసు నమోదు చేసి కనగర్తిలోని క్లినిక్‌ను సీజ్ చేశారు. ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ఇంజక్షన్లు, సెలైన్లు ఇవ్వవద్దని, మెడికల్ కౌన్సిల్ నియమ నిబంధనల ప్రకారం ప్రాథమిక చికిత్స చేయాలన్నారు. గ్రామాల్లో ఆర్ఎంపీలు ఎవరైనా మెడికల్ కౌన్సిల్ నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి

**- ఆర్జీ-3, ఏపీఏ. జీఎం. కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. శనివారం సెంటినరీ కాలనీలోని విటిసిలో స్కిల్ డెలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ నందు సింగరేణి సంస్థ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో 30 మంది అభ్యర్థులకు రెండు వారాల పాటు నిర్వహించిన ఉచిత కంప్యూటర్, డిటిపి నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్ లను అందశేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం



చేసుకొని, నైపుణ్యా న్ని సంపా దించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని, సమీప గ్రామాల అభివృద్ధి కోసం ఉపాధి అవకాశాలు పెంచడానికి సింగరేణి సంస్థ సిఎస్ఆర్ లో బాగంగా ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ స్కిల్ డెలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో సుమారు 38 కోర్సు లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ, వీటిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని, స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలోపేతం కావలని అన్నారు. కార్యక్రమంలో ఎస్వోటు జియంలు యం.రామ్మోహన్, బి.వి.సత్య నారాయణ, మేనేజర్ సుజీత్, డివై ఎస్ఇ శ్రీనివాస్, శిక్షకులు బెంజిమెన్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణ కార్యక్రమం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు, ఎలబాక, మామిడాలపల్లి గ్రామాలలోని రైతులకు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, అధికారులు హాజరై మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యంతో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమంను 15 రోజులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం, రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నుండి డా. సునీత, డా. శివకుమార్, డా.మహేష్, విస్తరణ విభాగం శాస్త్రవేత్త ప్రభాకర్, మత్స్య శాస్త్రవేత్త, మండల వ్యవసాయ అధికారి గణేష్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావణ్‌లు పాల్గొన్నారు.

## భవనం ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు నరహరి జగ్గారెడ్డి

**- జ్యోతి ప్రజ్వల చేసిన మూల ప్రభాకర్ రెడ్డి**

**సూర్య, రామడుగు**

రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలో శనివారం వీరాంజ నేయ రెడ్డి సంఘం నూతన భవనాన్ని జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు నరహర జగ్గారెడ్డి ప్రారంభించారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ సంఘం, ప్రధాన కార్యదర్శి బండ గోపాల్



రెడ్డి రెడ్డి సంఘం, మాజీ అధ్యక్షులు మూల ప్రభాకర్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి పింగిలి రవీందర్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా నరహరి జగ్గారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘం సభ్యులు బాంధవులు సంఘటితంగా ఉండి సమస్యల సాధన కోసం పోరాటం చేసినప్పుడు ఫలితాలు అందుతా యని సూచించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాజీ సంఘం అధ్యక్షులు మూల ప్రభాకర్ రెడ్డి, వీరాంజనేయ రెడ్డి సంఘం అధ్యక్షులు పీచు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్ర విద్యాసాగర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముదిగంటి రాజిరెడ్డి, కోశాధికారి చాడ దామోదర్ రెడ్డి, కార్యదర్శి చాడ గంగారెడ్డి సంఘం డైరెక్టర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## మంథనిలోని జేఎన్టీయూలో ప్రవేశానికి సింగరేణి ఉద్యోగుల పిల్లలు దరఖాస్తు చేసుకోండి

**- మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**





సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవలని మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ సల్ల శ్యాంసుందర్ తెలిపారు. మైనింగ్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లలో మూడు చొప్పున మొత్తం 36 సూపర్ న్యూమరి సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇందులో ఎగ్జిక్యూటివ్ పిల్లలకు 18 సీట్లు, సింగరేణి ఉద్యోగుల పిల్లలకు 18 సీట్లు కేటాయిస్తారని తెలిపారు, విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరంలో తెలంగాణ ఈఏపిసెట్‌లో అర్హత సాధించి ఉండాలని, నిర్ణీత నమూనాలలో దరఖాస్తును అన్ని సర్టిఫికెట్లతో జత చేసి జూన్ నెల 14వ తేదీలోగా జి.ఎం(హెచ్ఆర్‌డి)లో సమర్పించాలని సూచించారు, కౌన్సిలింగ్లో ఎంపికైన విద్యార్థులు నిర్ణీత ఫీజును జేఎన్టీయూహెచ్, యూనివర్సిటీ ఆఫ్ కాలేజ్ ఇంజనీరింగ్, మంథని పేరిట బ్యాంకులో చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఇట్టి అవకాశాన్ని సింగరేణి ఉద్యోగులు సద్వినియోగపర్చుకోగలరని వారు సూచించారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిర క్రీడాకారులకు టీ షర్ట్స్ అందించిన కానిస్టేబుల్ స్వామి

**సూర్య, జూలపల్లి**



మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న వాలీబాల్ వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న క్రీడాకారులకు జూలపల్లి పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎం.స్వామి 50 మంది క్రీడాకారులకు టీషర్ట్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఎటువంటి చెడు వ్యసనాలకు అలువటుపడకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ ఉండాలని కోరుతూ క్రీడాకారులను ప్రోత్సహించలనే ఉద్దేశంతో ఆయన తండ్రి కీ.శే రాజయ్య జ్ఞాపకార్థం క్రీడాకారులకు టీ షర్ట్స్ అందించానని నిత్య సాధనతో క్రీడల్లో రాణించాలనే పట్టుదలతో లక్ష్యాన్ని సాధిస్తారని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనను సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ కూసి రాకేష్, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు ఆవుల రాజు, సుల్తాన్ సాగర్, చేపురిమహేష్, గీసా కేతన్, మల్లెతుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి జీవన్ ప్రమాన్ సర్టిఫికెట్ అందించాలి

**- వెల్ఫేర్ జీఎం జీ.వి.కిరణ్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సీఎంపీఎఫ్ ద్వారా పెన్షన్ పొందుతున్న రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో జీవన్ ప్రమాన్ సర్టిఫికెట్ విధిగా సీఎంపీఎఫ్ వారికి అందజేయాలని వెల్ఫేర్ జీఎం జీ.వి.కిరణ్ కుమార్ తెలిపారు. సకాలంలో జీవన్ ప్రమాన్ సర్టిఫికెట్ అందజేయని సంధర్భంలో రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ జనవరి నెల నుండి నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం విదిగా జీవన్ ప్రమాన్ సర్టిఫికెట్ అందజేయడం పరిపాటిగా పాటించాలని సూచించిన ఆయన సీఎంపీఎఫ్ వారు పెన్షనపంపిణీ బాధ్యత ఎస్బీఐ దన్బాద్ వారికి అప్పగించినట్లు తెలిపారు. 2023 సంవత్సరం నుండి దేశ వాప్తంగా సీఎంపీఎఫ్ పెన్షన్ పంపిణీ ఎస్బీఐ చేపట్టగా ఇటీవల చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు జీవన్ ప్రమాన్ సర్టిఫికెట్ అందజేకపోవడం, సరైన సమాచారం లేకుండా ఇవ్వడం మూలంగా చాలా మంది పెన్షన్ పొందలేకపోతున్నట్లు తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రతి రిటైర్డ్ ఉద్యోగి నవంబర్ నెలలో తమకు సంబందించిన జీవన్ ప్రమాన్ సర్టిఫికేట్ మీ సేవా సెంటర్లో ఆన్లైన్ చేసి సంబంధిత ఎస్బీఐ బ్యాంకు వారికి లేదా సీఎంపీఎఫ్ వారికి అందజేయాల్సివుంటుందని తెలిపారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ఏర్పాట్లు

**సూర్య, రామడుగు**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దినోత్సవాన్ని సోమవారం ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీవో సంగి రాజేశ్వరి తెలిపారు. సోమవారం ఉదయం జాతీయ జెండాను ఎగురవేసునట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

# వర్క్ అడ్జస్ట్మెంట్ ఉత్తర్వులపై ఎస్టీయూ ప్రాతినిధ్యం

**- నూతన డిఇఓను కలిసిన ఎస్టీయు జిల్లా శాఖ**

**సూర్య రామడుగు**



జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన మొండయ్యని ఎస్టియు జిల్లా శాఖ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొన్ని నోట్ పుస్తకాలు పెన్నులు వారికి అందజేశారు. అనంతరం పలు సమస్యలపై జిల్లా శాఖ ప్రాతినిధ్యం చేసి వీలయినంత తొందరగా ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై లిఉపాధ్యాయ సంఘాలతో సంధాన సమావేశంలి ఏర్పాటు చేయాలనినూతన విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోపు జరగనున్న వర్క్ అడ్జస్ట్మెంట్ లో ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చూడాలని,ఎఫ్ ఎ సి బాధ్యతలు నిర్వహిస్తున్న పాఠశాలలో వారి స్థానంలో మరొక సబ్జెక్టు ఉపాధ్యాయున్ని నియమించాలని సర్దుబాటు ప్రక్రియ సజావుగా సాగాలని డిఇఓకి వినతి పత్రం అందించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠశాలల్లో సర్వీస్ పర్సన్లను కొనసాగించుటకు ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు పిఆర్ శ్రీనివాస్ కట్టా రవీంద్ర చారి, జిల్లా ఆర్థిక కార్యదర్శి గుండ శ్రీనివాస్ రాష్ట్ర బాధ్యులు పిన్నింటి తిరుపతిరావు సాన కిషన్ కొట్టె లక్ష్మణరావు వెలిచాల వెంకటస్వామి మహాదేవుని నారాయణస్వామిజిల్లా బాధ్యులు కోట శ్యామ్ కుమార్ దేవనూరి రఘు సమ్మయ్య తాటిపాముల శ్రీనివాస్, రామకృష్ణ, మధు కుమార్, రవీంద్ర నాయక్, లక్ష్మీ రాజం, వినోద్, సంతోష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అర్జీ-2 ఏరియా సిఎంఓఏఐ అధ్యక్షునిగా ఏం. రాముడు

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఆర్జీ-2 ఏరియా కోల్ మైన్స్ ఆఫీసర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(సీఎంఓఏఐ) అధ్యక్షుడుగా ఎస్ఓటు జీఎం ఏం.రాముడు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్జీ -2 ఏరియా సీఎంఓఏఐ ప్రతినిధులు ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. అలాగే కార్యదర్శిగా సంజీవ్, జాయింట్ ట్రెజరర్గా భాస్కర్ రెడ్డి ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు

**- తెలంగాణ యూత్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి**

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని శనివారం ప్రముఖ సంఘ సేవకులు తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు తెలంగాణ యూత్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు ముదిగంటి విష్ణువర్ధన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జైశ్రీరామ్ జై హనుమాన్ జి నామస్వరనా ఎంతో గొప్పదని ప్రసిద్ధిగాంచిన ఆంజనేయ స్వామి దేవాలయం దర్శనం మహాభాగ్యమని అని ఆయన అన్నారు. ప్రజలు రైతాంగం సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో విరజిల్లాలని పూజలు నిర్వహించినట్టు వారు తెలిపారు. ఆంజనేయస్వామి కరుణ కటాక్షం అందరికీ మంచి జరగాలని వారు వేడుకున్నారు. మన సనాతధర్మం భావితరాలకు అందించవలసిన బాధ్యత అందరి పని ఉందని ఆయన పేర్కొన్నారు. వారి వెంట బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, సామాజికవేత్త, రాష్ట్ర గవర్నర్ తెలంగాణ రాష్ట్రస్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్, సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం జిల్లా కార్యదర్శి ఈరెడ్డి రెడ్డి రాజిరెడ్డి, చింతల సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆదికి మంత్రి పదవి రావాలని దేవాలయంలో పూజలు

**సూర్య - కథలాపూర్**

మండలంలోని అంబా రీపేట గ్రామంలోని ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో శని వారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జవ్వాజి రవి ఆద్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాబోవు మంత్రి వర్గ విస్తరణలో వేములవాడ ఎమ్మెల్యే కు మంత్రి పదవి రావాలని దేవునికి ప్రత్యేక పూజలు చేశామని తెలిపారు. ప్రజల్లో అంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గంను అభివృద్ధి బాటలో పయనింపజేస్తున్న బిసి బిడ్డ,ప్రజా నాయకుడు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కు మంత్రి వర్గ విస్తరణలో చోటు కల్పించాలని దేవున్ని కోరుతూ కొబ్బరి కాయలు కొట్టామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎ ఎం సి డైరెక్టర్ చీటి జగన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జవ్వాజి ఆదిరెడ్డి, రౌతు గంగారాం, తిక్క రవి, తోకల దేవయ్య, గంగ నర్సయ్య, శేరు రాజం, రాచమల్ల నవీన్, చిలుక వెంకటేష్, శంకర్ తదితరులు ఉన్నారు.

## మహాలక్ష్మీ వీధిలో రోడ్డుకు అడ్డంగా పడివున్న చెట్లను తొలగించాలి

**- భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర లీగల్సేల్ కన్వీనర్ రేగుల రాజ్ కుమార్**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో మహాలక్ష్మి వీధిలో మహాలక్ష్మి గుడి ఎదురుగా వున్న రోడుపై అడ్డంగా నరికిన చెట్లు పడి వుండడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర లీగల్సేల్ కన్వీనర్ రేగుల రాజ్ కుమార్ అన్నారు. దీంతో వాహనదారులు, పాదచారులకు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## బండి సంజయ్ వివాహ దినోత్సవ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

కరీంనగర్ పార్ల మెంట్ అభ్యర్థి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అపర్ణల వివాహ దినోత్సవ వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా జరిపారు. పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బండి సంజయ్ అపర్ణ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఇలాంటి వివాహ దినోత్సవ వేడుకలు మరెన్నో జరుపు కోవాలని ఆకాంక్షిస్తూ కేకులు ఒకరినొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని ప్రస్తుత అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో స్నేహితులు పదో తరతగతి వరకు కలిసి ఉంటారని, వారి బంధం విడదీయలేనిదని అన్నారు. అనంతరం వారికి విద్యాబోధనలందించిన అప్పటి ఉపాధ్యాయులను షాలువతో సన్మానించి ప్రతి ఒక్కరు గురువులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలాంటి గురువులతో గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


## అంటరానితనం నిర్మూలనకు కృషి చేయాలి

**సూర్య పెగడపల్లి**

అంటరానితనం నిర్మూలనకు ప్రజల ప్రతి ఒక్కరు కృషి చేయాలని అధికారులు అన్నారు. మండలంలోని ఐతుపల్లి గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. కుల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కులవివక్ష చూపినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పౌరుని హక్కులు, కుల వివక్ష నిర్మూలన, పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఎంపీఓ మహేందర్, ఆర్ ఐ జమున, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణం మున్సిపల్ నగరపాలక కార్యాలయ భవనంలో బిజెపి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్-అపర్ణ పెళ్లిరోజు సందర్భంగా బిజెపి మాజీ మేయర్ సునీల్ రావు మాజీ ఎంపీపీ వాసాల రమేష్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవరెడ్డి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి ఎర్రోళ్ల ప్రశాంత్ గోదారి నరేష్ కలిసి బొకే ఇచ్చి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఇంకా మరెన్నో ఉన్నతమైన పదవులు స్వీకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునికి పరామర్శ


**సూర్య, వీణవంక**



ఇటీవల ప్రమాదానికి గురైన వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగాడి తిరుపతి రెడ్డిని యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ప్రభాకర్, సమ్మిరెడ్డి, అమృత, ప్రభాకర్, చిట్టిమల్రి రవి, అప్పని కొమురయ్య, దాసర లోకేష్, చందు, వంశీకృష్ణ, రాకేష్, నాగరాజ్, తాళ్లపల్లి కుమారస్వామి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షునికి ఘన సన్మానం

**సూర్య - మానకొండూర్**



మానకొండూరు మండల కేంద్రంలో మాదిగ ఉద్యోగ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు రేణిగుంట నాంపల్లి శనివారం మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పూలమాల, గజమాల శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నాంపల్లి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా గత 30 ఏళ్ల క్రితం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ సంఘం ఏర్పాటయిందన్నారు. అప్పటినుంచి ఎమ్మార్పీఎస్లో అనేక పదవులను చేపట్టి మాదిగల ఉద్యోగుల సమస్యల పట్ల ఉద్యమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు రావడం పట్ల వరంగల్లో జరిగే సన్మాన కార్యక్రమానికి వెళుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణికుంట చంద్రమౌళి, కల్వల స్వామి, కనకం ఉదయ్, రేణిగుంట విజయ్, అజయ్, కనకం లక్ష్మయ్య, కిష్టయ్య, ఆర్.ఆంజనేయులు, రాకేష్ పోచయ్య, రాజయ్య, రెనుకుంట సంపత్ తదితరులు ఉన్నారు.

## రామడుగులో ఎస్జిటియు ఆధ్వర్యంలో బడిబాట..

**- బడిబాటలో కరివేద మహిపాల్ రెడ్డి**

**సూర్య రామడుగు**




రామడుగు మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఎస్జీటీయూ తెలంగాణ టీచర్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామలస్తులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వేణు కుమార్, ఎస్జిటియు రాష్ట్ర అధ్యక్షులు కరివేద మైపాల్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు విజేందర్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కిషన్, సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి గోనె సత్యం, మాజీ ఎంపీపీ పూరెల్ల, మాజీ ఉపసర్పంచ్ రాజు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధూమపానం ఆరోగ్యాన్ని నాశనం చేసే మానసిక బానిసత్వం

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్**

**సూర్య జగిత్యాల**

ధూమపానం అనేది కేవలం ఒక అలవాటు కాదునీ అది మన ఆరోగ్యాన్ని నాశనం చేసే ఒక మానసిక, శారీరక బానిసత్వం అని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ అన్నారు. ప్రపంచ ధూమపానం వ్యతిరేక దినోత్సవం - ను పురస్కరించుకొని స్థానిక ఐడిఓసి కార్యాలయం నుండి ఐఎంఏ హాల్ వరకు ప్లకార్డులు చేతపట్టుకుని ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ధూమపానం వ్యతిరేక దినోత్సవం అంటే వరల్డ్ నో టొబాకో డే ఇది ప్రతి సంవత్సరం మే 31వ తేదీన జరుపబడుతుందన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ దినాన్ని ప్రవేశపెట్టిన ప్రధాన ఉద్దేశ్యం ధూమపానం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడం, ఈ వ్యసనాన్ని వదిలేసేందుకు ప్రోత్సహించడం.ధూమపానం అనేది కేవలం ఒక అలవాటు కాదు, అది మన ఆరోగ్యాన్ని నాశనం చేసే ఒక మానసిక, శారీరక



బానిసత్వం అని వివరించారు. జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ధూమపానంతో కలిగే నష్టాల గురించి వైద్య సిబ్బంది ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్సీడీ డాక్టర్ అర్చన మాట్లాడుతూ సిగరెట్, గుట్కా, బీడీ వంటి పదార్థాల్లో నికోటిన్ అనే విషపదార్థాలు ఉంటాయి.ఇవి ఊపిరితిత్తుల క్యాన్సర్, హార్ట్ అటాక్, స్ట్రోక్, నోటి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తాయి.పాసివ్ స్మోకింగ్ వల్ల ధూమపానం చేయని వారు కూడా అంటే ధూమపానం సేవించే వారి పక్కన ఉన్న వారు కూడా బలవుతుంటారు ముఖ్యంగా చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు.ధూమపానం వ్యసనానికి బానిస అయిన సమాజం: మన దేశంలో ప్రతి సంవత్సరం లక్షలాది మంది ఈ వ్యసనంతో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వం ఎంత అవగాహన కల్పించినా, ఇంకా ఈ వ్యసనం నుండి బయటపడలేని వారు అనేకమంది ఉన్నారని తెలిపారు. అనంతరం ఐఎంఏ హాల్లో జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రజలను చైతన్యపరిచే విధంగా ఆరోగ్య సిబ్బంది కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లవలసింది గా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, డాక్టర్ ఎన్ శ్రీనివాస్, డాక్టర్ అర్చన, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ కోటగిరి సుధీర్, సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం, డిపిఓ రవీందర్, ఏ ఎం ఓ సత్యనారాయణ, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు శ్రీధర్, రాజేశం, ఎన్ సి డి కోఆర్డినేటర్ లు మురళీధర్, శ్యామ్ ,హెల్త్ ఎడ్యుకేటర్ కటుకం భూమేశ్వర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వాహణ.

**సూర్య.బీర్కూర్.**



పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించా రు. ప్రతి ఒక్కరు పొగాకు దూరంగా ఉండాలని పొగాకు వలన కలిగే అనర్థాలను గ్రామంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విఠలేశ్వర స్వామి వార్షికోత్సవం

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా**

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలో గల విఠలేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా నిజామా బాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పంప్ హౌస్ లో ఎలక్ట్రిసిటీ అధికారుల పర్యటన

**సూర్య/సదాశివనగర్**



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మల్లన్న గుట్ట వద్ద ఉన్న మిషన్ భగీరథ పంప్ హౌస్ పనులలో భాగంగా కామారెడ్డి ఎలక్ట్రిసిటీ ఎస్సీ శ్రావణ్ కుమార్, డి, ఈ కళ్యాణ్ చక్రవర్తి, ఏడిఈ నరేష్, ఏఏ ఈ గంగాధర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సప్లై పోజిషన్ అధికారులను ఆరా తీశారు. 11 కేవీ గాయత్రి ఫీడర్, 11 కెవి మర్కల్ ఏ జి ఎల్ ద్వారా అల్టర్నెట్ సప్లై ఇవ్వడానికి అధికారులను ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ సిబ్బంది ఏ ఏ ల్ ఎం మోభ్య నాయక్, ఏ ఎల్ ఎం సందీప్, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పపల్లి చెరువును కాపాడాలని తహశీల్దారు కు వినతి

**సూర్య - కథలాపూర్**



మండలంలోని ఇప్పపల్లి గ్రామ చెరువును కాపాడాలని శనివారం బిసి జిల్లా సంఘం అధ్యక్షుడు యాగాండ్ల రమేశ్ గౌడ్ ఆద్వర్యంలో తహసీల్దార్ వినోద్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొందరు గ్రామ చెరువును కబ్జా చేసి పంటలు వేసుకుంటున్నారని,చెరువును తనిఖీ చేసి వారి నుండి దానిని కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచు కోలి నరేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ గంగం గంగా రెడ్డి,గ్రామస్తులు దోనకంటి గంగాధర్, సంబ నవీన్, దేశవెని కొండయ్య తదితరులు ఉన్నారు.

## నూతన తాహసిల్దారును కలిసిన బీజేపీ నాయకులు

**సూర్య మల్యాల**



మల్యాల మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో ఇటీవల నూతన బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ కే వసంత ను శనివారం బిజెపి మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. మాజీ ఎంపీటీసీ సంఘని రవి. నులుగొండ సురేష్. పిల్లి రాజశేఖర్. గౌతమ్. నీలం రవి. పంబాల గంగాధర్. మిరుదొడ్డి హరీష్. పోరెడ్డి రంజిత్. తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు

**- కలెక్టర్ సత్యప్రసాద్**


**సూర్య కోరుట్ల రూరల్**




కోరుట్ల మండలంలోని మొహన్ రావ్ పేట్ గ్రామంలోతెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ,శనివారం రోజున తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకు మంజూరి పత్రాల పంపిణీ చేసిన కలెక్టర్ జిల్లాలోని కోరుట్ల మండల కేంద్రంలోఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మోహన్ రావు పేట్ రైతు వేదిక లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లు చేశారు . కోరుట్ల.మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సాంక్షన్ అయినవి. ఇందులో 5 గ్రామాల వారికి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పంపిణీ చేసినవి 114.కోరుట్ల మండలంలోమిగతా ఇండ్ల మంజూరి పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మఇండ్ల మంజూరు పత్రాలను వారి వారి గ్రామాలలో ఇవ్వడం జరుగుతుందని అన్నారు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి హౌసింగ్ పి డి ప్రసాద్ ఎమ్మార్వో కృష్ణ చైతన్య ఎంపీడీవో మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

## ఘనంగా పదవి విరమణ వీడ్కోలు

**సూర్య మల్లాపూర్**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిం చిన హెల్త్ సూపర్వైజర్ ప్రభావతి ఉద్యోగ పదవి విరమణ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో డా. వాహినీ ఆద్వర్యంలో శనివారం ఉద్యోగ విరమన సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ డిఎంహెచ్వో ఎన్ శ్రీనివాస్ చేతులమీదుగా విరమణ పత్రాన్ని అందజేసారు. సుదీర్ఘ కాలంగా విధుల్లో సేవలందించిన ఆమెకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న బ్యాంక్ మేనేజర్ కు సన్మానం

**సూర్య మల్లాపూర్**



మండలంలోని ముత్యంపేట్ బ్రాంచ్ ఇండియన్ బ్యాంకు మేనేజర్ గా విధులు నిర్వహించిన కొమరబత్తిని నరేష్ కరీంనగర్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా రేగుంట మాజీ సర్పంచ్ రంగు రామగౌడ్ ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేసారు. బ్యాంకులో అందరితో మమేకమై మండల ప్రజలకు విశేష సేవలందించారని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**సూర్య ఎండపల్లి**



రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగా హన కలిగి ఉండాలని ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి అన్నారు. మండలం లోని గుల్ల కోట లో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు, కుల వివక్ష లేకుండా గ్రామంలో సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి మండల ఇంచార్జ్ తాసిల్దార్ గ్రామ ప్రత్యేక అధికారి ఎడ్ల అనిల్ కుమార్, ఎం ఏ ఓ మహేష్ ఏపీవో అనిల్, ఆర్ ఐ,అన్వేష్, ఏ ఈ సమ్మయ్య, సూపర్వైజర్ మనోరమ, ఏపీఎం చంద్రకళ వసతిగృహ సంక్షేమ అధికారి ఎండి అప్సర్ , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు కారోబార్ వెంకటేష్ సెర్ప్ సిసి తిరుపతి, అంగన్వాడి టీచర్స్ భూలక్ష్మి గంగజమున సువర్ణ పుష్పలత, మహిళా సంఘాల ప్రతినిధులు లత భూలక్ష్మి ఆశా వర్కర్లు సుజాత లక్ష్మి సిహెచ్ సుజాత ,స్వప్న, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ వేడుకలకు జిల్లాకుఎన్నారై అడ్వయిజరీ బృందం

**సూర్య జగిత్యాల:**



జగిత్యాల జిల్లా కేంద్రంలో జూన్ 2న అధికారికంగా నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు, తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీకి చెందిన నలుగురి బృందాన్ని ప్రోటోకాల్ తో ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జగిత్యాల జిల్లాకు చెందిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, గుగ్గిల్ల రవిగౌడ్ లను జగిత్యాల జిల్లాలో జరిగే అధికారిక కార్యక్రమాలతో పాటు, జూన్ 2న జరిగే వేడుకలకు ఆహ్వానించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ కు సూచిస్తూ తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి (జీఏడి పొలిటికల్) ఎం. రఘునందన్ రావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకుగల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీ పై అధ్యయనం చేయడానికి రెండేళ్ల కాలపరిమితితో ఎన్నారై అడ్వయిజరీ కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 10న జి.ఓ. విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీలో వైస్ చైర్మన్ తో సహా నలుగురు జగిత్యాల జిల్లా వాసులకు చోటు దక్కడం విశేషం.